

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శనివారం 28-03-2026 | సంపుటి - 27 | సంచిక -305 | రూ : 4 | పేజీలు: 8





2లో

## బాబోయ్.. దోమలు..!

- రాత్రివేళ స్వైర విహారం.. ప్రతి ఇంటా జ్వర బాధితులే
- పదుల సంఖ్యలో డెంగ్యూ కేసులు
- డివిజన్ల విభజనతో ఇబ్బందులు
- 'ఎంటమాలజీ' పనితీరుపై విమర్శలు

హైదరాబాద్ : దోమల సమస్య రోజురోజుకూ తీవ్ర రూపం దాల్చుతోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో దోమలు విజృంభిస్తుండటంతో ప్రజలు నిద్ర లేక ఇబ్బందులు పడుతున్నారు. అసలే ఎండాకాలం.. మార్చిలోనే ఉక్కపోత తీవ్రంగా ఉంది. చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. బస్తీ ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతుండగా.. ప్రతి ఇంటా జ్వరం కేసులు వెలుగు చూస్తున్నాయి. ముఖ్యంగా బస్తీల్లో డెంగ్యూ, మలేరియా జ్వరాలు పెరుగుతున్నాయి. ఇంటింటి తనిఖీల్లేకపోవడంతో జ్వరాలతో బస్తీవాసులు మంచాన పడుతున్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎంటమాలజీ విభాగం బలహీనంగా ఉండటం, ఇటీవల బదిలీలు జరగడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఇంటింటి తనిఖీలను ముమ్మరం చేసి దోమల వ్యాప్తిని అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు. తరువాయి 2లో

## సిద్దిపేటపై కాంగ్రెస్ గురి



2లో



## కమనీయం కళ్యాణం..

- వేద మంత్రోచ్ఛరణల నడుమ సీతారాముల కళ్యాణం
- భక్తజనసంద్రమైన భద్రగిరి
- పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన సీఎం రేవంత్ దంపతులు
- రూ.351 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన




ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భక్తజనకోటి మధ్య.. శ్రీరామనామస్మరణల నడుమ... వేదమంత్రోచ్ఛరణలతో భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. శ్రీరామనవమిని పురస్కరించుకుని శుక్రవారం భద్రాచలంలోని మిథిలా స్టేడియంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమేతంగా హాజరై స్వామి వారికి, అమ్మ వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు, వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. ఉదయం 8 గంటలకు మొదట గర్భగుడిలో మూలవిరాట్‌కు లఘు కల్యాణం నిర్వహించారు. ఆ తర్వాత ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగిస్తూ మిథిలా స్టేడియానికి తీసుకువచ్చారు. అక్కడ విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, శ్రీయోద్వాహం, యోక్త్రాబంధనం, అలంకరణ, కన్యాదానం తదితర కార్యక్రమాలు నిర్వహింఇన తరువాత అభిజిత్‌లగ్నంలో స్వామి, అమ్మవార్ల శిరస్సులపై జీలకర్ర బెల్లం ఉంచి పెళ్లితంతు కొనసాగించారు. మధ్యాహ్నం 12:13 గంటలకు మాంగళ్యధారణ జరుగగా ఆ తరువాత తలంబ్రాల వేడుక, హారతి సమర్పణతో వివాహతంతు ముగిసింది. చివరగా సీతారాములకు తిరువీధి సేవ నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. త్రాగునీరు, అన్న ప్రసాదం, వైద్య శిబిరాలు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించడంతో భక్తులు ఎలాంటి తరువాయి 2లో

## రూ.138కోట్ల సైబర్ దోపిడీ

- కరీంనగర్‌లో భారీ 'మ్యూల్ అకౌంట్ల' ముఠా గుట్టురట్టు!
- ఆర్‌బీఎల్ బ్యాంక్ మేనేజర్ సహ 13 మంది అరెస్ట్
- విదేశాలకు భారీగా సొమ్ము మళ్లింపు
- మీడియాకు కీలక వివరాలు వెల్లడించిన సీపీ గౌస్ ఆలం
- కరీంనగర్ పోలీసుల 'ఆపరేషన్ క్రాక్‌డౌన్ 1.0' సక్సెస్




కరీంనగర్ : కమీషన్ల ఆశ చూపి సామాన్యుల పేర్లతో బ్యాంక్ అకౌంట్లు తెరిపించడం.. ఆపై ఆ ఖాతాల ద్వారా సైబర్ మోసాల సొమ్మును విదేశాలకు మళ్లించి భారీ కుంభకోణానికి తెరలేపారు. ఈ ఘరానా మ్యూల్ అకౌంట్ల నెట్‌వర్క్‌పై కరీంనగర్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. రత్నాకర్ బ్యాంక్ లిమిటెడ్ (ఆర్‌బీఎల్) మేనేజర్ సహకారంతో ఏకంగా రూ.138 కోట్ల అక్రమ లావాదేవీలు సాగించిన సైబర్ క్రైమ్ ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. సైబర్ నేరాలకు కేంద్ర బిందువుగా మారుతున్న 'మ్యూల్ బ్యాంక్ ఖాతాల'పై కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కొరడా ఝులిపించింది. శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఈ భారీ కుంభకోణానికి సంబంధించిన విస్తుపోయే నిజాలను వెల్లడించారు. దేశవ్యాప్తంగా సైబర్ మోసాలకు పాల్పడే ముఠాలకు సహకరిస్తున్న స్థానిక నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు తరువాయి 2లో




## సజావుగా పెట్రో ఉత్పత్తుల సరఫరా

- రాష్ట్ర, జిల్లా కమిటీల ఏర్పాటు
- ప్రధాని మోదీకి వివరించిన సీఎం

హైదరాబాద్: రాష్ట్రంలో పెట్రో ఉత్పత్తుల సరఫరా సజావుగా కొనసాగేలా చర్యలు తీసుకున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాకు సంబంధించి సమీక్షకు హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో

తరువాయి 2లో

## సభలో సీరియస్‌నెస్ ఎక్కడ..?

- అసెంబ్లీ కంటే ఇతర అంశాలకే ఎక్కువ ప్రాధాన్యత
- అసమగ్రంగా చర్చలు.. అంతంతమాత్రంగా హాజరు
- చిట్‌చాట్‌లపై ఉన్న శ్రద్ధ చర్చలపై లేదు?
- ఇక ప్రజా సమస్యలకు చోటేది?



2లో

## రష్యా నుంచి గ్యాస్!

* దిగుమతికి సన్నాహాలు 2లో



## టీమ్ ఇండియాలా పనిచేద్దాం



- ఇంధన భద్రతకు భరోసానిద్దాం
- నిత్యావసర వస్తువుల సరఫరాపై రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో కంట్రోల్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టండి
- అక్రమ నిల్వదారులపై ఉక్కుపాదం మోపండి
- సంక్లిష్ట పరిస్థితులను విజయవంతంగా అధిగమిద్దాం

2లో

### తల్లిదండ్రుల్ని పట్టించుకోకుంటే..

## ఉద్యోగి జీతంలో 15%కోత

- నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ
- నేడు అసెంబ్లీలో తెలంగాణ ఉద్యోగుల జవాబుదారీతనం, పర్యవేక్షణ బిల్లు2026

2లో



# టీమ్ ఇండియాలా పనిచేద్దాం

ఢిల్లీ: పశ్చిమాసియా సంక్షోభం కారణంగా దేశంలో ఇంధన కొరత రాకుండా, వస్తు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రధాని మోదీ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పిలుపునిచ్చారు. గల్ఫ్ యుద్ధం నేపథ్యంలో భవిష్యత్తు పరిణామాలను ఎదుర్కొనేందుకు శుక్రవారం సాయంత్రం రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని మోదీ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీమ్ ఇండియాలా కలిసికట్టుగా పనిచేస్తే ప్రస్తుత సంక్లిష్ట పరిస్థితులను దేశం విజయవంతంగా అధిగమిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రుల సూచనలు, సలహాలను ప్రధాని అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక, వాణిజ్య స్థిరత్వం, ఇంధన భద్రత, ప్రజాప్రయోజనాల సంరక్షణకు అగ్ర ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. పారిశ్రామిక రంగాన్ని, సరఫరా వ్యవస్థలను బలోపేతం చేయాలని సూచించారు.

**రైతుల ఇబ్బందుల నివారణపై..**

‘‘వ్యవసాయ రంగంలో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ముఖ్యంగా ఎరువుల నిల్వ, పంపిణీపై దృష్టి సారిస్తే రాబోయే ఖరీఫ్ సీజన్‌లో రైతుల ఇబ్బందులను తప్పించడానికి వీలవుతుంది. వదంతులు, తప్పుడు సమాచారాల వ్యాప్తిపై అప్రమత్తంగా ఉండాలి. ప్రజల్లో భయాందోళనలను నివారించడానికి ఎప్పటికప్పుడు కచ్చితమైన, విశ్వసనీయ సమాచారం వ్యాప్తిలో ఉంచడం చాలా ముఖ్యం.

**కొవిడ్ అనుభవంతో సన్నద్ధం**

పశ్చిమాసియా సంక్షోభం వంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్న పూర్వానుభవం మనకుంది. కొవిడ్ మహమ్మారి సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా టీమ్ ఇండియాలా పని చేశాం. వస్తు సరఫరా, వాణిజ్యం, రోజువారీ జీవితాల్లో ఎదురైన సమస్యలను సమర్థంగా అధిగమించాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న ఆ సహకారం, సమన్వయమే గొప్ప బలం. ప్రస్తుతం పరిస్థితులు చాలా గతిశీలంగా ఉన్నాయి. నిరంతరం గమనిస్తూ తగిన వ్యూహాలు అమలుచేయాలి. ఇందులో రాష్ట్ర ప్రభుత్వాలదే కీలకపాత్ర. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిరంతరం సమాచార మార్పిడి జరగాలి. దక్షిణాసియాలో తమ పౌరులున్న రాష్ట్రాలు వారి బాగోగులు చూడటం కోసం హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేసి నోడల్ అధికారులను నియమించాలి. బాధిత కుటుంబాలకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించడానికి జిల్లా స్థాయిలో యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.

**అక్రమార్కులపై కఠిన చర్యలు..**

అన్నిరకాల వస్తువుల సరఫరా సక్రమంగా సాగేలా చూడాలి. అడ్డంకులు సృష్టించే అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఇందుకోసం రాష్ట్రం, జిల్లా స్థాయిల్లో కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు చాలా ముఖ్యం. దీనివల్ల స్థానిక యంత్రాంగాన్ని అప్రమత్తంచేసి ఇబ్బందులను నియంత్రించడానికి వీలవుతుంది. నిత్యావసర వస్తువుల కొరత రాకుండా అందుబాటులో ఉంచడం వల్ల ప్రజల్లో తలెత్తే అనవసర భయాందోళనలను నివారించడానికి వీలవుతుంది. ఆన్‌లైన్ మోసాలు, నకిలీ ఏజెంట్లపై నిఘాపెట్టాలి. నౌకలు, అత్యవసర సరఫరాలు, మారిటైం ఆపరేషన్స్ విషయంలో ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించేందుకు సరిహద్దు, తీరప్రాంత రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలి.

**పరిశ్రమల సమస్యలపై..**

పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలకు ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని ఉత్పత్తి, ఉద్యోగాలు స్థిరంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలి. అన్ని స్థాయిల్లో బలమైన సమన్వయ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శుల స్థాయిలో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించి పరిస్థితులను పర్యవేక్షించాలి.

**ప్రత్యామ్నాయ వనరులకు ప్రోత్సాహం..**

జీవ ఇంధనాలు, సౌర విద్యుత్తు, విద్యుత్తు వాహనాల్లాంటి ప్రత్యామ్నాయ వనరులను ప్రోత్సహించాలి. పైప్డ్ గ్యాస్ కనెక్షన్లను విస్తరించాలి. రాష్ట్రాల క్రియాశీలక భాగస్వామ్యంతో దేశీయంగా చమురు, సహజ వాయువు ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉంది’’ని ప్రధాని మోదీ తెలిపారు.

**ప్రధాని మోదీకి అభినందనలు**

ప్రస్తుత పరిస్థితులపై కేంద్ర కేబినెట్ కార్యదర్శి టీవీ సోమనాథన్ ముఖ్యమంత్రులకు ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రాలు ఏం చేయాలన్నది చెప్పారు. ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్రం తీసుకుంటున్న ముందు జాగ్రత్త చర్యలను ముఖ్యమంత్రులు అభినందించారు. పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ నిల్వలు తగినంత ఉన్నాయని, అందువల్ల అన్నిచోట్లా పరిస్థితులు నిలకడగా కొనసాగుతాయని తెలిపారు. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ తగ్గించడాన్ని స్వాగతించారు. ప్రజల ప్రయోజనాలను రక్షించడానికి కేంద్రంతో కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహా పలు రాష్ట్రాల సీఎంలు పాల్గొన్నారు. ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాలకు ఈ సమావేశం నుంచి మినహాయింపునిచ్చారు.

# సజావుగా పెట్రో ఉత్పత్తుల సరఫరా

హైదరాబాద్: రాష్ట్రంలో పెట్రో ఉత్పత్తుల సరఫరా సజావుగా కొనసాగేలా చర్యలు తీసుకున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాకు సంబంధించి సమీక్షకు హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో కమిటీని నియమించి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో.. అన్ని రాష్ట్రాల సీఎంలతో ప్రధాని మోదీ శుక్రవారం సాయంత్రం నిర్వహించిన వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గ్యాస్ సరఫరా, పెట్రోల్, డీజిల్ విక్రయాలు.. బ్లాక్ మార్కెట్ నిరోధానికి కమిటీలు ఏర్పాటు చేసి నోడల్ అధికారులను నియమించినట్లు మోదీకి తెలిపారు. ప్రాధాన్య క్రమంలో ఆసుపత్రులు, పాఠశాలలు, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను పంపుతున్నట్లు చెప్పారు. ప్రతి బంక్‌లో స్టాక్ ఎంత ఉంది.. ఎంత వినియోగిస్తున్నారు.. అనే అంశాన్ని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో సాధారణ రోజుల్లో రోజుకు 36,189 కిలో లీటర్ల పెట్రోల్, డీజిల్ వినియోగం జరుగుతుందని, ప్రస్తుతం 1,88,210 కిలో లీటర్ల నిల్వలు ఉన్నట్లు వివరించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరతపై సోషల్ మీడియాలో అపోహలు, భయాందోళనలు కలిగేలా పోస్టులు పెడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# రూ.138కోట్ల సైబర్ దోపిడీ

కరీంనగర్ : కమీషన్ల ఆశ చూపి సామాన్యుల పేర్లతో బ్యాంక్ అకౌంట్లు తెరిపించడం.. ఆపై ఆ ఖాతాల ద్వారా సైబర్ మోసాల సొమ్మును విదేశాలకు మళ్లించి భారీ కుంభకోణానికి తెరలేపారు. ఈ ఘరానా మ్యూల్ అకౌంట్ల నెట్‌వర్క్‌పై కరీంనగర్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. రత్నాకర్ బ్యాంక్ లిమిటెడ్ (ఆర్‌బీఎల్) మేనేజర్ సహకారంతో ఏకంగా రూ.138 కోట్ల అక్రమ లావాదేవీలు సాగించిన సైబర్ క్రైమ్ ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. సైబర్ నేరాలకు కేంద్ర బిందువుగా మారుతున్న ‘మ్యూల్ బ్యాంక్ ఖాతాల’పై కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కొరడా ఝులిపించింది. శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఈ భారీ కుంభకోణానికి సంబంధించిన విస్తుపోయే నిజాలను వెల్లడించారు. దేశవ్యాప్తంగా సైబర్ మోసాలకు పాల్పడే ముఠాలకు సహకరిస్తున్న స్థానిక నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు పోలీసులు ‘ఆపరేషన్ క్రాక్‌డౌన్ 1.0’ను ప్రారంభించారు. ఈ దర్యాప్తులో మొత్తం 24 మంది నిందితులను గుర్తించగా, వారిలో 13 మందిని శనివారం రిమాండ్‌కు తరలించారు.

**కంచే చేను మేసిన వైనం..**

ఈ కేసులో అత్యంత విస్మయకరమైన విషయం ఏమిటంటే.. ప్రజల సొమ్ముకు రక్షణ కల్పించాల్సిన బ్యాంకు అధికారులే నేరస్థులతో కుమ్మక్కయ్యారు. హన్మకొండకు చెందిన ఆర్‌బీఎల్ బ్యాంక్ మేనేజర్ భువనగిరి కళ్యాణ్, కరీంనగర్‌కు చెందిన మరో బ్యాంక్ ఉద్యోగిని అయేషా బేగం నేరుగా ఈ ముఠాకు సహకరించినట్టు పోలీసులు గుర్తించారు. నిందితులు మూడు అంచెలుగా ఈ సైబర్ దందాను నడిపిస్తున్నారు. కొందరు సమన్వయకర్తలు మ్యూల్ ఖాతాల ఏర్పాటును దగ్గరుండి పర్యవేక్షిస్తారు. మధ్యవర్తులు సామాన్య ప్రజలను టార్గెట్ చేసి, వారికి కొంత కమీషన్ ఆశ చూపి బ్యాంక్ ఖాతాలు తెరిపిస్తారు. ఖాతాదారులు కొద్దిపాటి డబ్బు కోసం ఆశపడి తమ వ్యక్తిగత ఖాతాలను, లాగిన్ వివరాలను నేరగాళ్లకు అప్పగిస్తారు. ఈ విధంగా సేకరించిన ఖాతాల ద్వారా సైబర్ నేరగాళ్లు తాము మోసగించిన డబ్బును విదేశాలకు సులువుగా మళ్లించేవారని సీపీ గౌస్ ఆలం వివరించారు. రూ.138 కోట్ల లావాదేవీలు.. 8 కేసులు నమోదు పోలీసుల ప్రాథమిక విచారణలో ఈ ముఠా చేసిన ఆర్థిక లావాదేవీల గణాంకాలు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి. వర్చువల్ ఖాతాల ద్వారా రూ.12,25,31,665, అలాగే బ్యాంక్ మ్యూల్ ఖాతాల ద్వారా రూ. 125,80,71,688.. మొత్తంగా సుమారు రూ.138 కోట్లకు పైగా లావాదేవీలు జరిగినట్టు గుర్తించారు.

# బాబోయ్.. దోమలు..!

హైదరాబాద్ : దోమల సమస్య రోజురోజుకూ తీవ్ర రూపం దాల్చుతోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో దోమలు విజృంభిస్తుండటంతో ప్రజలు నిద్ర లేక ఇబ్బందులు పడుతున్నారు. అసలే ఎండాకాలం.. మార్చిలోనే ఉక్కపోత తీవ్రంగా ఉంది. చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. బస్తీ ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతుండగా.. ప్రతి ఇంటా జ్వరం కేసులు వెలుగు చూస్తున్నాయి. ముఖ్యంగా బస్తీల్లో డెంగ్యూ, మలేరియా జ్వరాలు పెరుగుతున్నాయి. ఇంటింటి తనిఖీల్లేకపోవడంతో జ్వరాలతో బస్తీవాసులు మంచాన పడుతున్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎంటమాలజీ విభాగం బలహీనంగా ఉండటం, ఇటీవల బదిలీలు జరగడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఇంటింటి తనిఖీలను ముమ్మరం చేసి దోమల వ్యాప్తిని అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**వైద్యం దైన్యం.. మలేరియా పంజా**

‘ఎంఎంసీ’ పరిధిలో మలేరియా జ్వరాలు విస్తరిస్తున్నాయి. పదుల సంఖ్యలో కేసులు నమోదవుతున్నాయి. ఇటీవల ఉపాధి నిమిత్తం అల్వాల్‌కు వలస వచ్చిన కుటుంబంలో ఓ మహిళకు తీవ్ర జ్వరం రావడంతో కుటుంబ సభ్యులు స్థానికంగా ఉండే ఓ ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లగా.. మలేరియా పాజిటివ్ అని తేలింది. దీంతో వైద్యులు అత్యవసర చికిత్స కోసం గాంధీ లేదా ఉస్మానియా ఆస్పత్రి తీసుకెళ్లాలని సూచించారు. మరుసటి రోజు ఉస్మానియా ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతిచెందింది. సకాలంలో సరైన వైద్యం అందకపోవడంతోనే ఆ మహిళ మృతిచెందినట్టు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

**మొక్కుబడిగా ఎంటమాలజీ విభాగం..!**

కార్పొరేషన్‌కు పారిశుధ్య విభాగం ఎంత ముఖ్యమో..? ఎంటమాలజీ అంతే. కానీ, తాజాగా జీహెచ్ఎంసీ సిబ్బందిని మూడు కార్పొరేషన్లకు బదిలీ చేయడంతో ఎంటమాలజీ విభాగం మరింత బలహీనమైంది. ఫాగింగ్ మిషిన్లు పనిచేయక, ఇంటింటి తనిఖీలు జరగక ప్రజలు దోమకాటుతో ఆస్పత్రులపాలవుతున్నారు. మల్కాజిగిరి నగరపాలక సంస్థ ఎంటమాలజీ విభాగాన్ని బలోపేతం చేయడంపై చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉంది. కార్పొరేషన్‌కు చీఫ్ ఎంటమాలజిస్టు (సీఈ), 3 జోన్లకు ముగ్గురు సీనియర్ ఎంటమాలజిస్టులు (ఎస్ఈ), 14 సర్కిళ్లకు సహాయ ఎంటమాలజిస్టులు (ఏఈ), డివిజన్‌కో ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు (ఈఎస్ఏ), వారి కింద కార్మికులు పని చేయాల్సి ఉంది.

# రష్యా నుంచి గ్యాస్!

అంతర్జాతీయంగా ముడిచమురు ధర పెరుగుతున్న నేపథ్యంలో, రష్యా చమురు విక్రయాలపై అమెరికా ఆంక్షలు సడలించింది. వెంటనే అక్కడి సంస్థల నుంచి ముడిచమురు దిగుమతి చేసుకునేందుకు మన రిఫైనరీలు ఆర్డర్లు పెట్టాయి. ఇప్పుడు ద్రవరూప సహజ వాయువు (ఎల్ఎన్‌జీ) కొనుగోళ్లనూ పునరుద్ధరించాలని భావిస్తోంది. హర్మూజ్ జలసంధి అవాంతరాలు ఇపుడిపుడే తొలగిపోయేలా కనిపించకపోవడమే ఇందుకు నేపథ్యం. గ్యాస్ విక్రయానికి కూడా అమెరికా ఆంక్షలు తొలగాల్సి ఉంది. దేశంలో కొరత ఎదురవుతున్నందున, ఎల్ఎన్‌జీ కోసం భారత్ ముందుకు వెళ్లాలనుకుంటే.. అమెరికా నుంచి త్వరగానే అనుమతులు రావచ్చని విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ వార్తా సంస్థ ‘రాయిటర్స్’ తెలిపింది.

**దిల్లీలో సమావేశం**

రష్యా డిప్యూటీ ఇంధన మంత్రి పావెల్ సొరోకిన్‌తో భారత పెట్రోలియం, సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పురి ఈనెల 19న భేటీ అయ్యారు. ఈ సమావేశంలోనే ఎల్ఎన్‌జీ ఒప్పందంపై చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. రష్యా ఎల్ఎన్‌జీ కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉండాలని, దేశీయ ఇంధన దిగుమతిదార్లకు అప్పుడే సలహా ఇచ్చినట్లు సమాచారం. ఆంక్షల మినహాయింపు సాధ్యాసాధ్యాలపై అమెరికాను భారత్ సంప్రదించిందనీ అంటున్నారు.

**మనకు మేలేనా?**

రష్యా నుంచి ఎల్ఎన్‌జీ దిగుమతికి అనుమతులు వచ్చినా, ప్రయోజనాలు తక్కువేనని విశ్లేషకులు అంటున్నారు. రష్యాకు చెందిన గాజ్‌ప్రోమ్, భారత్‌కు చెందిన గెయిల్ మధ్య 2012లో కుదిరిన దీర్ఘకాల సరఫరా ఒప్పందంతో పోలిస్తే, తాజాగా కుదుర్చుకునే ఒప్పందం ఆర్థిక పరంగా అంతగా ఉపయోగపడకపోవచ్చని అంటున్నారు. అయితే కొరత నివారణే ఇప్పుడు ముఖ్యం కనుక, కేంద్రం ఏ విధమైన అడుగులు వేస్తుందన్నది ఇపుడు ముఖ్యం. ఇంధన భద్రత కోసం గత వారంలో పలు దేశాలతో భారత్ చర్చలు జరిపింది. రష్యా నుంచి తెచ్చుకునే ఎల్ఎన్‌జీ కేవలం వంటకు ఉపయోగించుకునేదే కాబట్టి ఆంక్షలు ఉండకపోవచ్చని సమాచారం. అమెరికా, ఇజ్రాయెల్ ఇరాన్ యుద్ధం ప్రారంభమయ్యాక, రష్యా నుంచి భారత్ 5060 మి. బ్యారెళ్ల చమురును కొనుగోలు చేసిందని అంచనా.

**ఎల్ఎన్‌జీ సరఫరా యథాస్థితి ఎపుడు?**

ప్రపంచ ఎల్ఎన్‌జీ రవాణాలో 20% హర్మూజ్ జలసంధి ద్వారానే జరుగుతుంది. ఇది ఆగింది. మనదేశానికి గ్యాస్ కీలక సరఫరాదారైన ఖతార్‌లోని అతిపెద్ద ఎల్ఎన్‌జీ ప్లాంటు, యుద్ధం వల్ల దెబ్బతింది. ఈ ప్లాంట్లలో కార్యకలాపాలు తిరిగి ప్రారంభించడానికి 35 ఏళ్ల సమయం పడుతుంది. అంటే ప్రస్తుతం ఏడాదికి 12.8 మిలియన్ టన్నుల గ్యాస్ సామర్థ్యం తగ్గినట్లు లెక్క. ఈ రెండు పరిణామాల నేపథ్యంలో.. అంతర్జాతీయంగా గ్యాస్ సరఫరా 35 మి. టన్నుల మేర తగ్గాయని అంచనా. ఇది 500 ఎల్ఎన్‌జీ కార్గో షిప్‌లకు సమానం. పశ్చిమాసియా ఉద్రిక్తతలకు ముందు, అంతర్జాతీయంగా ఎల్ఎన్‌జీ సరఫరా గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది 10% పెరగొచ్చన్న అంచనాలుండేవి. అమెరికా, ఖతార్‌లలో కొత్త ప్లాంట్లు అందుబాటులోకి వస్తాయన్న అంచనాల మధ్య.. ఎల్ఎన్‌జీ సామర్థ్యం 460484 మి. టన్నులకు పెరగొచ్చని భావించారు. దీనికి భిన్నమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. తాజా అంచనాల ప్రకారం.. ఖతార్, యూఏఈ నుంచి ఈ ఏడాది 33 మిలియన్ టన్నుల ఎల్ఎన్‌జీ ఎగుమతి తగ్గొచ్చన్నది ఎస్ అండ్ పీ గ్లోబల్ అంచనా. 202729 మధ్య కూడా సరఫరా ఏటా 19 మి. టన్నుల వరకు తగ్గొచ్చని చెబుతోంది. ఈ లెక్కన ప్రపంచ ఎల్ఎన్‌జీ సరఫరా యథాస్థితికి రావడానికి కొన్నేళ్లు పట్టొచ్చు.

# కమనీయం కళ్యాణం...



విగ్రహాలను పల్లకిలో ఊరేగింపు మిథిలా



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భక్త జనకోటి మధ్య.. శ్రీరామనామస్మరణల నడుమ... వేదమంత్రోచ్ఛరణలతో భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. శ్రీరామనవమిని పురస్కరించుకుని శుక్రవారం భద్రాచలంలోని మిథిలా స్టేడియంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమేతంగా హాజరై స్వామి వారికి, అమ్మ వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు, వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. ఉదయం 8 గంటలకు మొదట గర్భగుడిలో మూలవిరాట్‌కు లఘు కళ్యాణం నిర్వహించారు. ఆ తర్వాత ఉత్సవ స్టేడియానికి తీసుకువచ్చారు. అక్కడ విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, శ్రీయోద్వాహం, యోక్త్రాబంధనం, అలంకరణ, కన్యాదానం తదితర కార్యక్రమాలు నిర్వహింఇన తరువాత అభిజిత్‌లగ్నంలో స్వామి, అమ్మవార్ల శిరస్సులపై జీలకర్ర బెల్లం ఉంచి పెళ్లితంతు కొనసాగించారు. మధ్యాహ్నం 12:13 గంటలకు మాంగళ్యధారణ జరుగగా ఆ తరువాత తలంబ్రాల వేడుక, హారతి సమర్పణతో వివాహతంతు ముగిసింది. చివరగా సీతారాములకు తిరువీధి సేవ నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. త్రాగునీరు, అన్న ప్రసాదం, వైద్య శిబిరాలు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించడంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకున్నారు. -

అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ శంకుస్థాపన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించున్న అనంతరం ఆలయం వద్ద రూ.351 కోట్లతో చేపట్టిన ఆలయ అభివృద్ధి తొలిదశ పనులకు భూమి పూజ నిర్వహించారు. గోదావరి కరకట్ట, భక్తులకు వసతులు, ఆలయ విస్తరణ వంటి పనులు తొలి దశలో చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖ, ఎంపీ పోరిక బలరాం నాయక్, న్యాయమూర్తులు, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా అయ్యర్, ఎండోమెంట్ కమీషనర్ హన్మంత రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్, పీఓ బి. రాహుల్, అదనపు కలెక్టర్లు విద్యా చందన, వేణుగోపాల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, లక్షలాది మంది భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

- పుష్కరాల నాటికి తొలిదశ అభివృద్ధి పనులు పూర్తి: మంత్రి కొండా సురేఖ

భద్రాచలంలోని శ్రీ సీతారాముల వారి కళ్యాణానికి ప్రాముఖ్యత ఉందని, దేశ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు శ్రీ సీత రామచంద్ర స్వామి కళ్యాణాన్ని వీక్షిస్తారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడవ సంవత్సరం మంత్రిగా తాను ఈ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉంద రాష్ట్ర దేవాదాయ వాఖా మంత్రి కొండా సురేఖ అన్నారు. సీతారాముల కళ్యాణోత్సవం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలం ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో డిప్యూటీ సీఎం, స్థానిక మంత్రుల సహకారంతో అవసరమైన భూ సేకరణ చేపట్టినట్లు చెప్పారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు జరగనున్న నేపథ్యంలో మొదటి విడత క్రింద రూ.351 కోట్ల పనులకు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. పుష్కరాల సమయానికి ప్రస్తుతం చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు దేవాదాయ శాఖ కృషి చేస్తుందని అన్నారు. రెండవ విడత నిధులు విడుదల చేసి కృష్ణ పుష్కరాల నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు.

# నేడు జాతీయ లోక్ అదాలత్

**– జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**

ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టులలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. కక్షిదారులు తమ పెండింగ్ కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక అద్భుతమైన అవకాశమని పేర్కొన్నారు. రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్, బ్యాంకు రికవరీ, మోటార్ వాహన ప్రమాద నష్టపరిహారం, వివాహ బంధానికి సంబంధించి, ఆస్తి పంపకాల వివాదాలు, అద్దె వివాదాలు, ఇతర సివిల్, డ్రంక్ అండ్ డ్రైవ్, సైబర్ క్రైమ్, దొంగతనాలు తదితర కేసులను పరిష్కరించుకోవచ్చని సూచించారు. జిల్లాలోని కక్షిదారులు, ప్రతివాదులు తమ న్యాయవాదుల ద్వారా లేదా నేరుగా సంబంధిత కోర్టులలో సంప్రదించి తమ కేసులను లోక్ అదాలత్ జాబితాలో చేర్చుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కోర్టుల చుట్టూ తిరిగే శ్రమను, ఖర్చును తగ్గించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోరారు.

# మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహించాలి

* నలగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి..



నలగొండ, ప్రజాస్ఫూర్తి : మహిళలు తాము ఎంచుకున్న రంగంలో విజయం సాధించడానికి పురుషులు తగిన ప్రోత్సాహం సహకారం అందించాలని నల్గొండ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో వాసవి క్లబ్ కె సి జి ఎఫ్ నల్గొండ, వాసవి క్లబ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవం కార్యక్రమంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రజలకు ఎంతో విలువైన సేవలు అందిస్తున్న మున్సిపల్ వర్కర్స్, ఆశా వర్కర్స్, హోంగార్డ్స్, షీ టీమ్స్, డాక్టర్స్, లాయర్స్ లతోపాటు ఇతర రంగాలలో సేవలు అందిస్తున్న మహిళ ప్రముఖులను శాలువాలతో సత్కరించి మేమెంటోలు అందజేసి వారి సేవలను కొనియాడారు. నేడు మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో రాణిస్తూ ముందుకు దూసుకుపోతున్నారన్నారు. మహిళలకు సహనం ఓర్పు ఎక్కువ అని కుటుంబ బాధ్యతలతో పాటు ఇతర బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తూ సమాజంలో గుర్తింపు తెచ్చుకుంటున్నారని అన్నారు.ప్రతి మగాడి విజయం వెనుక మహిళ ఉంటుందని ఆకాశంలో సగం భూదేవిలో సగం మహిళని మహిళలను గౌరవిస్తే మంచి జరుగుతుందన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 104 ఏ డిస్ట్రిక్ట్ గవర్నర్ వీరెల్లి సతీష్ కుమార్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో 48 డివిజన్ కార్పొరేటర్ యామా కవిత దయాకర్ తో పాటు పలువురు మహిళ కార్పొరేటర్లు, వాసవి క్లబ్ స్ఫూర్తి అధ్యక్షురాలు మిట్టపల్లి సంతోష్,కార్యదర్శి మురారి శెట్టి నందిని, కోశాధికారి తాడిచెట్టి విజయ, వాసవి క్లబ్ కెసిజిఎఫ్ నల్గొండ అధ్యక్షుడు మిట్టపల్లి వాత్సవ్, కార్యదర్శి మురారిశెట్టి శంకర్, కోశాధికారి తాడిచెట్టి సంతోష్, తో పాటు వివిధ హోదాలలో ఉన్న వాసవి క్లబ్ సభ్యులు కోటగిరి రామకృష్ణ,మిట్టపల్లి రామన్న, తాళ్లపల్లి రాము, నూనె కిషోర్ కుమార్, నల్గొండ సంతోష్,వనం గోపికృష్ణ, వీరయ్య, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ భాగ్య, జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మీ డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ రాగ మాలిక, డాక్టర్ సంతోష్, తోపాటు వివిధ వాసవి క్లబ్ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో కన్నుల పండువగా శ్రీరామ కల్యాణం



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని పరిసర ప్రాంతాల్లో శ్రీరామనవమి వేడుకలు అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు కాలనీలు శ్రీ రామనామ స్మరణతో మారుమోగాయి. ఈ కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయా కాలనీల్లో జరిగిన కల్యాణ వేడుకల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జానంపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు స్వయంగా పర్యవేక్షించగా, కల్యాణోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. . ఆయా ఆలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కల్యాణాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, బీజేపీ నాయకులు శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, మున్సిపల్ చైర్మన్ బస్వం, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆలయానికి విరాళం ప్రకటించిన మాజీ మంత్రి



బోడుప్పల్, ప్రజాస్ఫూర్తి : శ్రీ రామ నవమి సందర్భంగా బోడుప్పల్ శ్రీ సీత రామాంజనేయ ఆలయం లో మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు మల్లారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మాణం జరిగిన ఆలయానికి ఐదు లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. పూజా కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, నాయకుకులు కొత్త చక్రపాణి గౌడ్, కటపల్లి రాంచేందర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, బొబల్ల లక్ష్మా రెడ్డి, శ్రీహరి గౌడ్, ప్రభాకర్ రెడ్డి, సత్యమూర్తి యాదవ్, కీర్తన రెడ్డి, మనోహర్ రెడ్డి, చిన్నిగాళ్ల వినయ్తదితరులు పాల్గొన్నారు. అనంతరం బోడుప్పల్ లోని మనసాని కాలనీ, మారుతీ నగర్ కాలనీ, టెల్లిఫోన్ కాలనీ ల 1లో శ్రీ సీత రాముల కళ్యాణం లో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.

# క్యాన్సర్ తో బాధపడుతున్న విలేఖరి కి ఆర్థిక సహాయం



ప్రజాస్ఫూర్తి, జన్నారం : జన్నారం మండలం కేంద్రానికి చెందిన విలేఖరి శనిగారపు మహేష్ కు మహేంద్ర సంఘం నాయకులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.గత కొన్నిరోజులుగా బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మహేష్ ను శుక్రవారం పరామర్శించి ఆయనకు వైద్య ఖర్చుల నిమిత్తం 18300/రూపాయాలను ఆర్థిక సహాయంగా అందజేశారు. అలాగే 2000 రూపాయలను జన్నారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిలువేరు నరసయ్య, పిల్లి మల్లయ్య, కోడి జుట్టు రాజన్న, పర్ల కనకయ్య, నగురు కిషన్, సంధ గోపాల్, పిల్లి అంజయ్య, నగురు మహేందర్, మదిర శ్రీనివాస్, సంద కృష్ణ, మదిర సతీష్, పర్ల శంకర్, కనికరపు సుధాకర్ , గుడ్ల రాజన్న, జాజాల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో పలువురు తహశీల్దార్ల బదిలీలు

ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : ఖమ్మం జిల్లాలో పాలన యంత్రాంగాన్ని మరింత పటిష్టాం చేసే దిశగా కలెక్టర్ అనుదీప్ పలువురు ఎమ్మార్వోలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల సమర్ధ నిర్వహనే లక్ష్యంగా ఈ మార్పులు చేపట్టారు. దీనిలో బాగంగా ఖమ్మం అర్బన్ ఎమ్మార్వో గా జయచందర్ డిప్యుటేషన్ పై నియామితులైయారు. ఖమ్మం రూరల్ కు వినయేందర్ రెడ్డి నేలకొండపల్లికి రాంప్రసాద్. బదిలీ చేశారు.

# శ్రీరాముని జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం

హైదరాబాద్ : శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పర్యటించారు. ఈ సందర్భంగా కొత్త తిమ్మాపూర్, పాత తిమ్మాపూర్, అమ్మ గార్డెన్‌తో పాటు క్యాతనపల్లిలోని పలు హనుమాన్ ఆలయాలను మంత్రి వివేక్ వెంకటస్వామి, ఆయన సతీమణి సరోజాతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా, తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు.



# జగద్గిరిగుట్ట లో కనుల పండుగగా శ్రీ రామ నవమి వేడుకలు




జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూంనగర్ లోని శ్రీ శివ సీతారామాంజనేయ దేవాలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితుల మధ్య సీతారాముల కళ్యాణం మహోత్సవ వేడుకలు కనులపండుగగా జరిగాయి. స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకలలో మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బొద్దు ఉమా మహేశ్వరరావు, అధ్యక్షులు బండి సత్యనారాయణ, కోశాధికారి నారా నరేందర్, సభ్యులు ఎం.వెంకట్ రెడ్డి, కొలుకుల జైహింద్,కల్లూరి పున్నారెడ్డి, వి.నరసింగరావు, మరెప్పన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం జగద్గిరిగుట్ట పూర వీధుల గుండ పల్లకి సేవ నిర్వహించారు..

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం



ప్రజాస్ఫూర్తి/ జన్నారం : మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని తిమ్మాపూర్, రేండ్లగూడ కిష్టాపూర్,పోనకల్ గ్రామాలతో పాటు మండలంలోని పలు గ్రామాలలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ఆలయ కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.. శ్రీరామ నవమిని పురస్కరించుకొని భక్తులు శుక్రవారం ఉదయం నుంచి స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . జన్నారం మండల కేంద్రంలో ఉన్న శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో ట్రస్ట్ చైర్మన్ మిక్కిలినేని రాజశేఖర్ పద్మజవల్లి దంపతులు,ఎంఆర్ నర్సింగారావు దంపతుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని పురోహితులు గుండి సత్యనారాయణ శర్మ, నరహరి శర్మ, గణేష్ శర్మ మంత్రోచ్చరణాల మధ్య ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల కళ్యాణం కు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టెంట్లు, తాగునీటి సౌకర్యం కల్పించారు.అనంతరం భక్తులకు పానకం వడపప్పు లను ప్రసాదంగా అందించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న సంతర్పణ నిర్వహించారు.

# 6 వ వార్డులో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



మహబూబాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి 6 వ వార్డ్ బేతాల్ గ్రామంలో అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆరవ వార్డు కౌన్సిలర్ భుక్య బుజ్జి రాంజీ నాయక్ ఆధ్వర్యంలో మొదటిసారిగా శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో గద్దపాటి సంతోష్, మల్యాల శ్రీనివాసరావు, చింతల సంపత్ రావు, తూముల శ్రీధర్, మేడార్పు కిషన్ రావు, పేరాల వెంగళరావు, ఏర్పుల రాజు , నెల్లూరి శ్రీధర్, అనపర్తి మదన్, సిరికొండ కృష్ణ, ఏర్పుల హుస్సేన్, ఏనుగంటి వెంకన్న, దూదికట్ల మధుకర్, ఏర్పుల ప్రశాంత్, జినుక ఎల్లయ్య, రాసాల వెంకటేష్, ఆదిముల్లా ప్రతాప్, ఏర్పుల మన్సూర్, శ్రీకాంత్, ఎర్రం వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే




మహబూబాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి: మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని జిల్లా వ్యవసాయ మార్కెట్ నందు మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్.ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్లో మొక్కజొన్న విక్రయించే ఏ రైతుకు ఎలాంటి ఆటంకాలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఆటంకాలు ఇబ్బందులు కలిగిన ఉపేక్షించబోమని అధికారులకు సూచించారు. రైతులు ఎలాంటి అపోహాలకు పోకూడదని ఎట్టి పరిస్థితుల్లో దళారులకు మీ యొక్క పంటను ముట్ట చెప్పొద్దని మీయొక్క పంటకు ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని సరైన గిట్టుబాటుధర కల్పించిందని వారికి సూచించారూ.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఏఎంసీ మార్కెట్ చైర్మన్ సుధాకర్ , వైస్ చైర్మన్ మదన్ లోయ , మున్సిపల్ చైర్మన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ , మహబూబాబాద్ మండల అధ్యక్షులు మిట్టకంటి రామ్ రెడ్డి , కౌన్సిలర్ చిధిరాల అరుణ జ్ఞానేశ్వర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి వెంకన్న, పలు వార్డుల ప్రస్తుత కౌన్సిలర్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డినగర్ డివిజన్ లో వైభవంగా శ్రీ రామ నవమి వేడుకలు



జగద్గిరిగుట్ట,ప్రజాస్ఫూర్తి :శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని చింతల్,విజయనగర్ కాలనీ, గాంధీనగర్, వెంకట్రాంరెడ్డి నగర్, నందానగర్, సంజయ్ గాంధీ నగర్, చెన్నారెడ్డి నగర్, గురుమూర్తి నగర్, గిరినగర్ తదితర ప్రాంతాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు స్థానిక మాజీ కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా బస్తీ,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : శ్రీ రామనవమి పర్వదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలలో, బస్తీలలో సంక్షేమ సంఘం , ఆలయ కమిటీ ల ఆధ్వర్యంలో శుక్రవారం సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలను తెలియజేశారు. శ్రీ రాముని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పలుకాలనీల,బస్తీల సంక్షేమ సంఘం నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సీతారాముల కల్యాణం లోక కల్యాణానికి ప్రతీక ఎమ్మెల్యే కూనంనేని



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: సీతారాముల కల్యాణం లోక కల్యాణానికి ప్రతీక అని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పలు మండపాలు, దేవాలయాలను సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్‌లతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. సంప్రదాయాలను గౌరవిస్తూ పండుగలను ఘనంగా నిర్వహించుకోవడం ఆనందదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శ్రీరామనవమి వేడుకలు సమాజంలో సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. భక్తిభావంతో జరుపుకునే పండుగలు నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలిలో మానసిక ప్రశాంతతను కలిగిస్తాయని అన్నారు. అనంతరం ప్రసాద పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.


# శ్రీరామ యువసేన ఆధ్వర్యంలో రాములోరి పెండ్లి



మల్కాజిగిరి, ప్రజాస్ఫూర్తి : శ్రీరామనవమి సందర్భంగా మల్కాజి గిరి సర్కిల్ వినాయక నగర్‌లో ఘనంగా రాములోరి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. శ్రీరామ యువసేన ఆధ్వర్యంలో శ్రీ బాలాజీ ఆన్లైన్ సర్వీసెస్ నిర్వాహకులు కల్లెపు సంతోష్ కుమార్ గౌడ్, సాయి ప్రసాద్ గౌడ్ సహకారంతో జరిగిన ఈ వేడుకలు అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో సాగాయి.. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, శ్రీరామచంద్ర స్వామి దివ్య కల్యాణాన్ని దర్శించుకొని భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. కార్యక్రమం సందర్భంగా భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు అన్నదానం కూడా నిర్వహించారు.

# సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం

* **సీతారామ కళ్యాణం లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.**





నల్లగొండ, ప్రజాస్ఫూర్తి :నల్గొండలోని రామగిరి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి వచ్చే సంవత్సరం శ్రీరామనవమి నాటికి మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.శ్రీరామ నవమిని పురస్కరించుకొని శుక్రవారం నల్గొండ పట్టణంలోని రామగిరి దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో మంత్రి పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామగిరి దేవాలయానికి ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు తరలివస్తారని చెప్పారు.దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని, వైకుంఠ దర్శనం, ఉత్తర ద్వార దర్శనం వంటి సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. దర్శన మార్గాల విస్తరణ కోసం అవసరమైన స్థల సేకరణకై ఇప్పటికే చర్చలు జరుపుతున్నామని, నెల రోజుల్లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. రామగిరి రామాలయానికి గొప్ప చరిత్ర ఉందని గుర్తుచేస్తూ, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. దేవాలయ భూములకు ఇబ్బంది కాకుండా నేషనల్ హైవే మార్గాన్ని బైపాస్ ద్వారా మళ్లించామని పేర్కొన్నారు. నల్గొండ పట్టణ ప్రజలు శ్రీరాముని కృపతో సుఖ : సంతోషాలతో ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి సహకారంతో రామగిరి రామాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఉత్తర ద్వార దర్శనానికి కృషి చేస్తానని చెప్పారు.స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, కార్పొరేటర్లు, భక్తులు ,ప్రజలు పాల్గొన్నారు

## సీతారామచంద్రస్వామి ఆలయాలలో ఎమ్మెల్యే కాలే యాదయ్య పూజలు



ప్రజాస్ఫూర్తి, వికారాబాద్ : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పలు ఆలయాలలో పూజలు చేశారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద గ్రామంలో వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో స్థానిక ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. చేవెళ్ల నియోజకవర్గ ప్రజలందరిపై ఆ సీతారాముల ఆశీస్సులు ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిదంగా నవాబు పేట్ మండలం మాదిరెడ్డిపల్లి, ఎల్లకొండ గ్రామాలలో ఘనంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : శ్రీరామ నవమిసందర్భంగా వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్నారు. దారూర్ మండలం కేరెళ్లి గ్రామంలోని ఆంజనేయస్వామి మందిరంలో, వికారాబాద్ పట్టణం శివారెడ్డి పేట్ లోని మల్లికార్జున స్వామి ఆలయం లో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ శ్రీరాముడి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ,కోరారు. ఈ పూజ కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ నాయకులు, గ్రామస్తులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ రాముని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

* **బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : శ్రీ రామ నవమి సందర్బంగా షాద్ నగర్ నియోజకవర్గంలో హాజీపల్లి, ఈశ్వర్ కాలనీ, వెంకటరమణ కాలనీ, సాయి బాబ కాలనీ, టీచర్స్ కాలనీ, పటేల్ రోడ్, పాపిరెడ్డి గూడ, పోమాల్ పల్లి, ఇన్ముల్ నర్వ, కొత్తూరులో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని స్వామి వారి దివ్య కళ్యాణాన్ని దర్శించుకున్నారు. షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలందరిపై శ్రీరాముని ఆశీస్సులు ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, రమేష్ రెడ్డి, మోహన్ సింగ్,క్యామ మహేష్, గుడాల రమేష్,చెవుల బాస్కర్,కుడుముల బాల్ రాజ్, గంగాదర్, అనిల్ కుమార్ గౌడ్, బాల్ రెడ్డి, భవాండ్ల మాణిక్యం, గోపాల్ నాయక్,నాగరాజు చారి,భూపాల్ రెడ్డి,ఆనంద్ రెడ్డి,శ్రావణ్ కుమార్, కుమ్మరి మహేష్, తదితరులు ఉన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం




నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు శ్రీ వెంకటరమణ జ్యువెలర్స్ యాజమాన్యం లకుమారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. వేద పండితుల వేదమంత్రో చరణాల నడుమ సాంప్రదాయ సిద్ధంగా సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద . కార్యక్రమంలో గంగిశెట్టి గోపాల్ కంచం దయాకర్ పి ఆనంద్ సంతోష్ సందీప్ వాసవి క్లబ్ శ్రేయోభిలాషి వాసవి క్లబ్ గ్రేటర్ సభ్యులు పాల్గొన్నారు.

## 'గూడెం'లో వానరసేన ర్యాలీ



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం:శ్రీరామనవమిని పురస్కరించుకుని కొత్తగూడెం పట్టణానికి చెందిన 'వానర సేన' ఆధ్వర్యంలో భారీ వాహన ర్యాలీ నిర్వహించారు. చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద వాహన ర్యాలీని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జెండా ఊపి ప్రారంభించారు. బాబుక్యాంప్, పోస్టాఫీస్, బస్టాండ్ సెంటర్ల మీదుగా భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ ప్రాంగణంలోని శ్రీ కోదండ రామాలయం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ర్యాలీలో భక్తులు భారీ జెండాలు పట్టుకుని, జై శ్రీరామ్ నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు.

## ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : షాద్ నగర్ పట్టణంలోని పలు దేవాలయాలలో ఘనంగా నిర్వహించిన శ్రీరామనవమి కల్యాణోత్సవాలలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీరాముని దివ్య కటాక్షంతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని, సమాజంలో ఐక్యత మరింత బలపడాలని కోరుకున్నారు. పండుగ ఉత్సాహంలో భక్తులతో కలిసిమెలిసి పాల్గొన్న ఆయన, ఆధ్యాత్మిక విలువలు మన జీవితాలను మార్గదర్శనం చేస్తాయని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి తన లక్ష్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, వేణుగోపాల్, నక్కల వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు వాణి పాండురంగారెడ్డి, వసంత శ్రీనివాస్, శారద శేఖర్, అశోక్ యాదవ్, గోపాల్, శివ ఎస్పీ, మాజీ కౌన్సిలర్లు నందకిషోర్, చెట్ల నరసింహా, నాయకులు చెట్ల శంకర్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలి




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : అమెరికా దేశంతో, యూరోప్ యూనియన్ దేశాలతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాల పేరుతో చేసుకున్న చీకటి అసమాన ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ గుజ్జు దేవేందర్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్జిల్లా కేంద్రంలో పెరుమామిళ్ల జగన్నాథం భవనంలో ఎస్ కే యం మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లపు సుధాకర్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు లో పాల్గొన్న ఆయన మాట్లాడారు. అనంతరం ఏఐపీకేఎం యు రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న చంద్రన్న, ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గునిగంటి రాజన్న, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల సాయన్న, ఏఐకేఎంఎస్ సనప పొమ్మన్నలు మాట్లాడుతూ భారతదేశ వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి తీసుకువెళ్లే తప్పుడు ఒప్పందాలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై రైతాంగం మార్చి 10నుంచి ఏప్రిల్ 13 వరకు దేశవ్యాప్తంగా దశలవారిగా ఉద్యమాలు చేపట్టానున్నట్లు తెలిపారు. జిల్లాలో మండల కేంద్రాలలో మార్చి 30 న స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ,కలెక్టర్ లకు వినతి పత్రాలు అందించాలన్నారు. ఏప్రిల్ 13న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరుగు మహాధర్నాకు మహబూబాబాద్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున రైతు రైతు కూలి సంఘాలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అలవాల వీరన్న, బండపల్లి వెంకటేశ్వర్లు,దంతోజు ఉపేంద్ర చారి ,ఎడ్ల మల్లయ్య, అరుణోదయ రాష్ట్ర కన్వీనర్ బత్తుల పాపారావు, బొమ్మల చిట్టిబాబు, జవాజి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం
# కళ్యాణ మహోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

- **మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ - లక్ష్మి దంపతులు**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కళ్యాణ మహోత్సవ, జాతర వాల్ పోస్టర్లను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ లక్ష్మి దంపతులు శుక్రవారం ఆవిష్కరించారు. ఏప్రిల్ 2వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి ధ్వజస్తంభ ప్రతిష్టాపన, కళ్యాణ మహోత్సవ, జాతర వేడుకలు కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జ్, యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు పబ్బు రాజు గౌడ్, దేవస్థానం చైర్మన్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ ఆంధోల్ మైసమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ కంచర్ల అశ్విన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు, వార్డు సభ్యుడు సుక్క రవీందర్, వార్డు సభ్యులు ఈద్దుల ఇంద్రసేన యాదవ్, షేక్ అంజుం అంజద్, పక్కిర్ వంశీధర్ రెడ్డి, ఉప్పరి అనిల్ కుమార్, రామలింగేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తలు సిలువేరు శంకర్, ఎల్లంకి లింగాచారి, దౌడి లింగస్వామి, జెర్రిపోతుల అఖిల మహేందర్, ఆంధోల్ మైసమ్మ తల్లి దేవస్థానం ధర్మకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈద్దుల హరిప్రసాద్, చామట్ల శ్రీనివాస్, బొంతల యువరాజ్, గుండ్ల అశోక్, ఈద్దుల బాబు యాదవ్, ఈద్దుల కేశవ్ యాదవ్, బుర్ర శివ కుమార్ గౌడ్, బుర్ర విజయ్ గౌడ్, పక్కిర్ వంశీధర్ రెడ్డి, మహంకాళి పృధ్వీ తదితరులు పాల్గొన్నారు.

## జన్నారం ను అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు కై
# ఏప్రిల్ 6న చలో మంచిర్యాల



ప్రజాస్ఫూర్తి, జన్నారం : జన్నారం ను అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు కై ఏప్రిల్ 6న చలో మంచిర్యాల కార్యక్రమంచేపట్టాలని నియోజకవర్గ సాధన కమిటీ తీర్మానం చేసింది. జన్నారం మండల కేంద్రంలో గల ప్రెస్ క్లబ్ భవనం లో వివిధ పార్టీలు ప్రజా సంఘాలు సామాజిక వేత్తలు మేధావులతో కలిసి శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ముందుగా జన్నారం అసెంబ్లీ నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ జన్నారం అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు చేస్తే ఇక్కడి ప్రజలకు వ్యాపారస్తులకు విద్యార్థి యువకులకు అభివృద్ధి ఏ విధంగా చెందుతుంది అనేక అంశాలపై మాట్లాడినారు. అదేవిధంగా రిటైడ్ ఉద్యోగులు జన్నారం డెవలప్ మెంట్ అధ్యక్షులు శ్రీరాముల కొండయ్య మాట్లాడుతూ టైగర్ జోన్ ఏర్పడక ముందు తరువాత జన్నారం మండల ప్రజల పరిస్థితులు ఏ విధంగా ఉందో పూర్తిగా వివరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కనికరం అశోక్ మాట్లాడుతూ జన్నారం అసెంబ్లీ నియోజకవర్గం కావాలంటే ప్రతి ఒక్కరు ఉద్యమాలలో పాల్గొనాలని కోరారు. లేకుంటే భవిష్యత్ లో జన్నారం అనే గ్రామమే కనుమరుగయే పరిస్తితి ఉందన్నారు. అదేవిధంగా సర్పంచుల పోరం మండల ప్రధాన కార్యదర్శి పవార్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులందరం ఉద్యమాలలో పాల్గొంటామని గ్రామ పంచాయతీలలో తీర్మానాలు చేస్తామని ప్రత్యేక్షంగా ఉద్యమాలలో పాల్గొంటామని అన్నారు. వడ్డెర సంఘం మండల అధ్యక్షులు బొంతల లక్ష్మణ్ మాట్లాడుతు టైగర్ జోన్ ఏర్పడి మా వృత్తినే దెబ్బ తీసిందని పనులు లేక పస్తులు ఉండే పరిస్తితి వచ్చిందని అన్నారు. మ్యాదరి సంఘం మండల కార్యదర్శి కోడిజుట్టు రాజన్న మాట్లాడుతు మా కులం వెదురు బొంగు పై అడవి ఉత్పతులపై ఆధారపడి జీవిస్తే అసలు వృత్తే కనుమరుగు అయే పరిస్తితి ఉందని అన్నారు. సీపీఎం మండల కార్యదర్శి కొండగుర్ల లింగన్న మాట్లాడుతు ఏది ఏమైన ఉద్యమాల ద్వారానే అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడుతుందని అన్నారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లా మాట్లాడుతు టైగర్ జోన్ పేరుతో అడవిని నమ్ముకొని ఉన్న ఆదివాసులదర్ని అడవి నుండి తరుముతున్నారని కనీసం వారికి జీవనోపాధి లేకుండ పోయిందని అన్నారు. మహిళా సంఘం నాయకురాలు జయ మాట్లాడుతూ ఉద్యమ పోరాటంలో మహిళలను అందర్నీ పాల్గొనేలా చేస్తామని అన్నారు. సామాజిక కార్యకర్తలు కొండపల్లి మహేష్ మామిడి విజయ్ రిటైడ్ ఉద్యోగుల సంఘం మండల ఉపాధ్యక్షులు కూకటికారి బుచ్చన్న మాట్లాడుతు రిటైడ్ ఉద్యోగులందరు ఈ పోరాటంలో పాల్గొంటామని అన్నారు. సీఐటీయూ నాయకులు దాసండ్ల రాజన్న అంబటి లక్ష్మణ్ లు తదితరులు పాల్గొని వారి వారి అభిప్రాయాలు చెప్పుతూ ఉద్యమాలు చేయాలని అందులో తాము ముందు ఉంటామని అన్నారు.


## సీతారాముల కళ్యాణ మహోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

* **ప్రజాస్ఫూర్తి, షాద్ నగర్**




షాద్ నగర్ పట్టణంలోని చటాన్ పల్లి,సాయిబాబా కాలనీ,ఆఫీసర్స్ కాలనీ,టీచర్స్ కాలనీ,అయ్యప్ప కాలనీ,మల్లికార్జున కాలనీలలో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవాల వేడుకలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ సీతారాముల కళ్యాణం కళ్లారా చూడటం కన్నుల పండుగని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు అనితరఘునాథ్ యాదవ్, బీఎస్ సుధీర్,వాణి పాండురంగారెడ్డి, నందారం అశోక్ యాదవ్,ఎస్పి శివ,ప్యాట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న మాజీ సర్పంచ్ కావలి గణేష్



దుండిగల్, ప్రజాస్ఫూర్తి : దుండిగల్ డివిజన్ పరిధిలోని మహేశ్వరం గ్రామంలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ మహేశ్వరి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీరుడు గణేష్, నాగారం జితయ్య, నిరుడు నరసింగరావు, నిరుడు సంజీవ, ఓట్ల శ్రీహరి, నాగారం కృష్ణ, నాగారం నరేష్, నీరుడు రాజు, కొవ్వల దుర్గారావు, మల్లెల దశరథ్, పోగుల నరసింహారావు, మల్లెల బాలకృష్ణ, పోగుల రమేష్, మల్లెల ప్రభాకర్, నీరుడు సాయి, ఐలాపురం శంకర్, మల్లెల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పూజల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ రోజారంగారావు



శేరిలింగంపల్లి, ప్రజాస్ఫూర్తి : వివేకానంద డివిజన్ లోని వివిధ ఆలయాల వద్ద జరిగిన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమాలలో మాజీ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావులు హాజరయ్యారు. వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక పూజలు చేశారు.కూకట్పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు ఆధ్వర్యములో కూకట్పల్లి గ్రామం లోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం వద్ద జరిగిన కళ్యానోత్సవం లో దంపతులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి కోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షుడిగా గోవర్ధన్ రెడ్డి



కూకట్ పల్లి, ప్రజాస్ఫూర్తి : కూకట్పల్లి కోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షుడిగా గోవర్ధన్ రెడ్డి ఎన్నికయ్యారు. కొలహాలంగా సాగిన ఎన్నికలు గురువారం ముగిశాయి. న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఈ ఎన్నికల్లో కొత్త కార్యవర్గం పోటీ ద్వారా ఎన్నుకున్నారు. నూతన ప్రధాన కార్యదర్శిగా కె. సురేందర్ గౌడ్ ఉపాధ్యక్షులుగా బి. సత్యనారాయణ, కె. శ్రీదేవి లు ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శిగా శివ ప్రసాద్ గౌడ్, కోశాధికారిగా కె. గోపాల్ రెడ్డి, క్రీడా కార్యదర్శిగా ఎన్. రమేష్, సాంస్కృతిక కార్యదర్శిగా వి. శ్రీలత ఎన్నికయ్యారు. మహిళా ప్రతినిధిగా చి. ప్రత్యూష, అదనంగా కార్యవర్గ సభ్యులుగా సోను మిత్తల్, ఎస్. ధనలక్ష్మి, శ్రీకాంత్ టి, నవీన్ కుమార్ ఎం, సందీప్ రెడ్డి ఎస్, కల్యాణి జి, వి. అరవింద్ ఎన్నికయ్యారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులకు న్యాయవాదులు అభినందనలు తెలియజేశారు

# కన్‌సాన్‌పల్లిలో సీతారాముల కళ్యాణ వైభోగమే...

* **పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించిన భక్తులు**

అందోలు, ప్రజాస్ఫూర్తి : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని అందోలు మండల పరిధిలోని కన్‌సాన్‌పల్లిలో జానకిరాముల కళ్యాణ మహోత్సవం కమనీయంగా జరిగింది. గ్రామంలోని రామాలయం వద్ద దేవునూరి స్వాతి మాణిక్యం దంపతులు సీతరాములకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలను సమర్పించగా గ్రామ పురోహితులు ఆనంద్ శర్మ దంపతుల చేతుల మీదుగా వైభవంగా జరిపించారు. పెద్ద ఎత్తున భక్తుల శ్రీరామ నామ స్మరణలతో ఆలయ ప్రాంగణం ఆధ్మాత్మిక వాతావరణం నెలకొంది. సీతరాముల కళ్యాణం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా కళ్యాణ వేదకను ఏర్పాటుచే□సి, విగ్రహాలను అందంగా ముస్తాబుచేశారు. కళ్యాణతంతులో



భాగంగా రాములవారితో సీత మెడలో తాళి కట్టించారు. ఈ కమనీయమైన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణ తంతును చూస్తూ భక్తజనం మురిసిపోయారు. కళ్యాణం సందర్భంగా స్వాతి మాణిక్యం దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మహిళలకు , చిన్నారి బాలికలకు చేతి గాజులను అందజేశారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులు సీతరాములకు తలంబ్రాలు పోసి దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఆవరణలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా టెంట్లు, త్రాగునీటి సౌకర్యాన్ని నిర్వహకులు కల్పించారు. అనంతరం అన్నధాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తెనుగు సునీత, మాజీ సర్పంచ్‌లు శేరి సంగారెడ్డి, విమలశ్రీ, శేరి మాణిక్‌రెడ్డి, సిహెచ్. వెంకటేశం, ఏయంసీ మాజీ డైరెక్టర్ శేరి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిటీసీ బాలయ్య, వార్డు సభ్యులు మహిపాల్, మాదవరెడ్డి, నాయకులు మొరబోయిన క్రిష్ణ, సురేష్‌రావు, రమేశ్‌గౌడ్, గజేందర్‌రెడ్డి, పంతులు ఈశ్వర్, ధీరజ్‌రెడ్డి, గొల్ల సంగమేశ్వర్ , ఎన్. వెంకట్‌రెడ్డి, హెచ్. వెంకట్ రెడ్డి, శంకర్‌రెడ్డి, జైరాంలు, కాల్వమీది రమేశ్, మొరబోయిన ఈశ్వరయ్య, రామన్నగారి చెంద్రయ్య, ఎం.మహేష్, భజరంగ్‌దళ్ సభ్యులు కాడెం శ్రీనివాస్, దేవునూరి శ్రీశైలం, చాకలి పాపయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో ఘనంగా సిలువ యాత్ర



ప్రజాస్ఫూర్తి , ఖమ్మం జిల్లా : ఖమ్మం జిల్లాలో బూడిదంపాడు నుండి కరుణగిరి వరకు ఆర్ . సి .యం చర్చి ఆద్వర్యంలో శుక్రవారం సిలువ యాత్ర ఘనంగా ప్రారంభమైంది . ఖమ్మం బైపాస్ రోడ్డులో మహిళలు సిలువను మోస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. యేసుక్రీస్తు సిలువలో అనుభవించిన శ్రమలను, మరణానికి ముందు పలికిన ఏడు మాటలను పాటల ద్వారా భక్తులకు వివరిస్తూ భక్తిశ్రద్ధలతో ముందుకు సాగారు.


## జిల్లా 'బార్' నూతన కమిటీ ఎన్నిక



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షుడిగా కిరణ్ కుమార్ ముదల్కర్ ఎన్నికయ్యారు. గురువారం రాత్రి వరకు జరిగిన ఓట్లు లెక్కింపులో మహిళా ఉపాధ్యక్షురాలిగా షాజహాన్ పర్వీన్, ఉపాధ్యక్షుడిగా కాటూరి సంజీవరావు, ప్రధాన కార్యదర్శిగా గడిపల్లి మహేశ్వర రావు, సంయుక్త కార్యదర్శిగా గడదాసు నాగరాజు, గ్రంథాలయ కార్యదర్శిగా దొడ్డ ప్రసాద్, కోశాధికారిగా జి.సంధ్యారాణి, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శులుగా బానోతు దేవదాస్, నకిరేకంటి ఉమ విజయం సాధించారు. మహిళా రిప్రజెంటేటివ్‌గా మల్లెల ఉషారాణి ఏకగ్రీవమయ్యారు.

## మనమండి హోటల్ ప్రారంభం

**- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో పద్మావతి ఫంక్షన్ హాల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన మనమండి హోటల్ ను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వ్యాపారం ఏదైనా నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. హోటల్ కు వచ్చే కస్టమర్లకు అందుబాటు ధరల్లో రుచికరమైన బిర్యానీ అందించాలన్నారు. హోటల్ వ్యాపారం కలిసి రావాలని ఆకాంక్షించారు. మనమండి యాజమాన్యం గౌడుగు మహేష్, గౌడుగు నిఖిల్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, 13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ విప్లవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్టీసీ కాలనీ లో శ్రీ సీతారాముల కళ్యాణం



మేడిపల్లి, ప్రజాస్ఫూర్తి : బోడుప్పల్ సర్కిల్ పరిధిలో గల ఆర్టీసీ కాలనీ లో ప్రతినిధుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో హాజరై అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మేకల మహేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి గణేష్ నాయక్ కోశాధికారి సామల అంజయ్య లతోపాటు అనుబంధ కాలనీవాసులు పాల్గొన్నారు.

## లోక్ భవన్‌లో శ్రీరామనవమి వేడుకలు.. గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ప్రత్యేక పూజలు



తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా వారి సతీమణి జానకి శుక్లాతో కలిసి లోక్ భవన్ లో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నారు. శుక్రవారం లోక్ భవన్ కమ్యూనిటీ హాల్ (సంస్కృతి)లో లోక్ భవన్ ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో గవర్నర్ దంపతులు పాల్గొని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి అధికారులకు మరియు సిబ్బందికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంగళ్ హాట్ లో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో గవర్నర్ పాల్గొన్నారు. భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని రథయాత్రను శివ్ ప్రతాప్ శుక్లా ప్రారంభించారు.

## చౌటుప్పల్ లో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

**: పట్టువస్త్రాలు సమర్పించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి - లక్ష్మి దంపతులు**





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం బస్టాండ్ ఆవరణలో శ్రీరామ నవమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ వేడుకలకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మి దంపతులు హాజరయ్యారు. శ్రీరామనవమి వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దంపతులకు మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యులు, శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ వేడుకల పాలకవర్గ సభ్యులు ఘన స్వాగతం పలికారు. శ్రీ సీతారామచంద్ర స్వాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. పట్టు వస్త్రాలు సమర్పించిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టు వస్త్రాలు సమర్పించిన దంపతులకు అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కల్యాణోత్సవం అనంతరం స్వామివారి తలంబ్రాలను స్వీకరించారు. హాజరైన భక్తులకు కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు బొబ్బిళ్ళ మురళి, చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, కౌన్సిలర్లు, దేవస్థానం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ దొంగల ముఠా గుట్టురట్టు.. 25 ఖరీదైన ఫోన్లు స్వాధీనం



వికారాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : వికారాబాద్ జిల్లాలో రద్దీగా ఉండే కూరగాయల మార్కెట్ ప్రాంతాలలో ఖరీదైన సెల్ ఫోన్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను జిల్లా సిసిఎస్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. జిల్లాలో సెల్ ఫోన్ దొంగతనాలను నివారించడానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు జిల్లా సీసీఎస్ ఇన్స్పెక్టర్ బల్వంత్ రాయ్, వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లాలోని వికారాబాద్ , బొరాన్‌పేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన సెల్ ఫోన్ దొంగతన కేసులపై దర్యాప్తు ప్రారంభించిన సీసీఎస్ బృందం, సీసీటీవీ ఫుటేజ్, టెక్నికల్ ఆధారాలను విశ్లేషించి నిందితుల కదలికలను గుర్తించింది. ఈ క్రమంలో సెల్ ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను గుర్తించి డోన్ మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ కు చెందిన కే.రవి అలియాస్ గౌరి ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు తనతో పాటు మరో ఐదుగురు పెద్దవారు, ముగ్గురు మైనర్ బాలుర సహాయంతో వికారాబాద్ పోలీస్ స్టేషన్, బొంరాస్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలలో జిల్లాలోని రద్దీ ప్రాంతాలలో దొంగతనాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నాడు. ఈ ముఠా సభ్యులు ఆటోలు, బైక్‌లపై తిరుగుతూ, రద్దీ మార్కెట్ లలో ఖరీదైన సెల్ ఫోన్‌లను లక్ష్యంగా చేసుకుని, ప్రజలు కూరగాయలు కొనుగోలు చేస్తూ అప్రమత్తంగా లేని సమయంలో మైనర్ బాలురతో దొంగతనాలు చేయించేవారు. అనంతరం సెల్ ఫోన్‌లను వెంటనే ముఠా సభ్యుల మధ్య మార్చుకుంటూ ఆధారాలు లేకుండా చేయడం జరుగుతుంది అని పోలీసులు తెలిపారు. సిసిఎస్ పోలీసులు, వికారాబాద్ పోలీసులు నిందితులు అద్దెకు తీసుకున్న నివాస ప్రాంతంలో సోదాలు నిర్వహించి, సుమారు 3,75,000 రూపాయల విలువ కల్గిన మొత్తం 25 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కేసులో నిందితులుగా కే. రవి అలియాస్ గౌరి, బి. మహేష్, ఆకుల కార్తీక్, వడ్డె మురళి, వడ్డె వెంకటేష్ సంపంగి తిరుపతి లను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా CCS ఇన్స్పెక్టర్ బల్వంత్ రాయ్ మాట్లాడుతూ రద్దీ ప్రదేశాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఖరీదైన మొబైల్ ఫోన్‌లను జాగ్రత్తగా ఉంచుకోవాలి. ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. సెల్ ఫోన్ దొంగతనాలు చిన్న నేరాలు కావని, వీటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ముఠా పట్టుబడటంలో కీలకంగా వ్యవహరించిన సీసీఎస్ టీం, వికారాబాద్ పీఎస్ సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్, సీసీఎస్ ఎస్ఐ రమేష్, పోలీస్ కానిస్టేబుల్లు రాజు, రామ కృష్ణ, రవీందర్, రమేష్, మునిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని సమీక్షలో CM రేవంత్ కీలక వ్యాఖ్యలు




హైదరాబాద్ : పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాకు సంబంధించి రాష్ట్రంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిటీని నియమించి, పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ప్రధాని మోడీకి తెలిపారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల పరిస్థితుల నేపథ్యంలో అన్ని రాష్ట్రాల సీఎంలతో ప్రధానమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని రాష్ట్రంలోని పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు అంశాలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సీఎస్ ఆధ్వర్యంలోని కమిటీ, నిరంతరం పరిస్థితులను సమీక్షిస్తున్నట్టు తెలిపారు. 33 జిల్లాల్లోనూ గ్యాస్ సరఫరా, పెట్రోల్, డీజిల్ విక్రయాలు, బ్లాక్ మార్కెట్ నిరోధానికి కమిటీలు ఏర్పాటు చేసి నోడల్ అధికారులను నియమించినట్లు వివరించారు. ప్రాధాన్యతా క్రమంలో ఆసుపత్రులు, పాఠశాలలు, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను పంపిణీ జరుగుతున్నట్టు చెప్పారు. ప్రతి బంక్‌లో ఉన్న స్టాక్, ఎంత వినియోగించారన్న వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో సాధారణ రోజుల్లో రోజుకు 36,189 కిలో లీటర్ల పెట్రోల్, డీజిల్ వినియోగం జరుగుతుందని, ప్రస్తుతం 1,88,210 కిలోలీటర్ల నిల్వలు ఉన్నట్టు ప్రధానమంత్రి దృష్టికి తెచ్చారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరతపై సోషల్ మీడియాలో అపోహలు, భయాందోళనలు కలిగేలా పోస్టులు పెడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణలో శిలాజ ఇంధనాలపై (బొగ్గు, చమురు, గ్యాస్) ఆధారపడడం తగ్గించి ఎలక్ట్రిక్ వాహనాల (EV) వినియోగాన్ని ప్రోత్సహించడం, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి పెంచడం వంటి వివరాలు, అందుకు తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణలో ఈవీ వాహనాలపై వందశాతం రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయించామన్నారు. ఈవీల తయారీ, బ్యాటరీ ఎకోసిస్టమ్‌ను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నమని చెప్పారు. హైదరాబాద్ నగరంలో 1.20 లక్షకుపైగా ఉన్న పెట్రోల్, డీజిల్ ఆటోలను రిట్రోఫిట్టింగ్ ద్వారా ఈవీలుగా మార్చే ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీలో ఇక ముందు అన్ని ఈవీ బస్సులనే వినియోగించనున్నట్లు తెలిపారు. సమావేశంలో తెలంగాణ సీఎస్ కె. రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి పాల్గొన్నారు.

## ఖమ్మంలో గాంధీ చౌక్ వద్ద ఘనంగా సీతారాముల కళ్యాణం



ప్రజాస్ఫూర్తి , ఖమ్మం జిల్లా: ఖమ్మం నగరం గాంధీచౌక్ సెంటర్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో సీతారాముల కళ్యాణోత్సవం వేద మంత్రోశ్చరణల మధ్య కనులపండుగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

## నూతన బార్ అసోసియేషన్ కు ఘన సన్మానం




చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలలో గెలుపొందిన నూతన పాలక వర్గానికి చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం సిపిఎం పార్టీ 16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బత్తుల దాసు జయమ్మ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు నిరుపేదమైన తనను ఆశీర్వదించారన్నారు. చట్టాలు, న్యాయస్థానాల మీద అవగాహన కల్పించే విధంగా మీ అందరి కృషి ఉండాలని కోరారు. ప్రజాసేవలో మనందరి కృషి ఉండాలన్నారు. సన్మానం స్వీకరించిన వారిలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాడూరు పరమేష్, సహాయ కార్యదర్శి మక్తల్ నరసింహ, లైబ్రరీ సెక్రటరీ నారి స్వామి, లేడీ రిప్రజెంటేటివ్ నకరికంటి జ్యోతి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎండి ఖయ్యూం పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదపు మూల మలుపులు లేని రోడు నెట్వర్క్ అభివృద్ధి చేస్తాం

**: ఎమ్మెల్యే కోమటిరెడ్డి**



నియోజకవర్గ అభివృద్ధి ముఖ్యమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొంపెల్లి చీకటి మోడీ మునుగోడు గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలలో ఆయన పాల్గొని అనంతరం మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రమాదపు మూలమలుపులు లేని నాణ్యమైన రోడ్ నెట్వర్క్ ను నిర్మించడానికే ముందుకు వెళ్తున్నామన్నారు. దాంట్లో భాగంగానే ప్రస్తుతం జరుగుతున్న రోడ్ల పనులలో ప్రమాదపు మూలమలుపులను, బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి ఆ ప్రాంతంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా స్ట్రైట్ గా రోడ్లు వేసేలా చేస్తామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మునుగోడు నియోజకవర్గంలో 5. 5 మీటర్ల వెడల్పుతో రోడ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 67 రోడ్లు, రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో 22 రోడ్ల పనులు జరుగుతున్నాయని గ్రామాలకు వెళ్తున్న సందర్భంలో ప్రమాదపు మూలమలుపులు బ్లైండ్ స్పాట్స్ చాలా ఉన్నాయని వాటిని తొలగించి రోడ్డును స్ట్రైట్ గా అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటివరకు పనులు జరుగుతున్న రోడ్లలో ప్రమాదపు మూల మలుపులు గుర్తించాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రమాదపు మూలమలుపులను తొలగించడంతోపాటు వేగాన్ని తగ్గించే స్పీడ్ బ్రేకర్స్, గ్రామ శివారులో గ్రామాల పేరుతో సైన్ బోర్డులు, బ్లింకింగ్ లైట్స్ ఉండేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని అవసరమైతే తానే స్వయంగా పరిశీలించి ప్రమాదపు మూలమలుపులు లేని నాణ్యమైన రోడ్లను అభివృద్ధి చేస్తామన్నారు.

# సైబర్ మోసాలపై ఉక్కుపాదం.. 12 మందిని అరెస్టు చేసిన పోలీసులు..!

మ్యూల్ బ్యాంక్ ఖాతాల ద్వారా సైబర్ మోసాలకు సహకరిస్తున్న నెట్‌వర్క్‌పై కరీంనగర్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. "ఆపరేషన్ క్రాక్‌డౌన్ 1.0" పేరుతో జరిపిన దాడుల్లో సంచలన విషయాలు వెలుగుచూశాయి. మొత్తం 24 మంది నిందితులను గుర్తించగా, అందులో 13 మందిని శనివారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ముఠా ద్వారా సుమారు రూ.138 కోట్లకు పైగా అక్రమ లావాదేవీలు జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. రత్నాకర్ బ్యాంక్ (RBL)తో పాటు



వర్చువల్ ఖాతాల ద్వారా జరిగిన మోసాలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. భారత న్యాయ సంహిత సెక్షన్ 112, 318(4)తో పాటు ఐటీ చట్టంలోని 66డీ సెక్షన్ కింద నిందితులపై చర్యలు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఈ ముఠాకు సంబంధించి విషయాలు వెలుగులోకి వచ్చాయి. కొందరు సమన్వయకర్తలు మొత్తం వ్యవహారాన్ని నడిపిస్తుండగా, మధ్యవర్తులు అమాయకులకు డబ్బు ఆశ చూపించి వారి పేర్లపై బ్యాంక్ ఖాతాలు తెరిపించారు. ఖాతాదారులు తమ ఖాతాలను నేరగాళ్లకు అప్పగించగా, ఆ ఖాతాల ద్వారా సైబర్ మోసాల సొమ్మును విదేశాలకు మళ్లించినట్లు పోలీసులు గుర్తించారు. అరెస్ట్ అయిన వారిలో బండారి సాయిరాం, అనుమాండ్ల రంజిత్, అలిగేటి మల్లేశం, బోగ రాకేష్, బండి ప్రణయ్ ఉన్నారు. అలాగే, ఆర్‌బీఎల్ బ్యాంక్ మేనేజర్ భువనగిరి కళ్యాణ్, అయేషా బేగం కూడా అరెస్ట్ అయ్యారు. మరికొందరు ఖాతాదారులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. లావాదేవీల వివరాల ప్రకారం.. వర్చువల్ ఖాతాల ద్వారా రూ.12.25 కోట్లు, ఆర్‌బీఎల్ బ్యాంక్ మ్యూల్ ఖాతాల ద్వారా రూ.125.80 కోట్లు చలామణి అయినట్లు గుర్తించారు. అయితే, కమిషన్ కోసం ఆశపడి తమ బ్యాంక్ ఖాతాలు, ఏటీఎం కార్డులు, లాగిన్ వివరాలను ఇతరులకు ఇవ్వవద్దని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. తెలియని వ్యక్తుల కోసం ఖాతాలు తెరవడం కూడా నేరమేనని స్పష్టం చేశారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్, అధికారిక వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కేసులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

## స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో సీఎం రేవంత్, భట్టి

త్వరలో నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో సీఎం రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం చోటు కల్పించింది. కేరళ, అసోం, పుదుచ్చేరి మూడు రాష్ట్రాలకు 40 మంది చొప్పున స్టార్ క్యాంపెయినర్లను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నియమించారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ఆయన జాబితా ను విడుదల చేశారు. ఇందులో తెలంగాణ





నుంచి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్‌ల పేర్లు ఉన్నాయి. కొద్ది రోజుల్లో కేరళ, అసోం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆయా రాష్ట్రాల్లో పార్టీని గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ప్రయత్నాలు మొదలుపెట్టింది. అత్యంత ప్రభావంగా ఉన్న నాయకులను ప్రచారంలో దింపేందుకు ప్రణాళికలు రచిస్తోంది.

## ఆత్మహత్యకు ఆయుధంగా మారిన పారాక్వాట్.. నిషేధించాలన్న ఎంపీ కడియం కావ్య

దేశవ్యాప్తంగా తీవ్ర ఆరోగ్య, పర్యావరణ ప్రమాదాలకు కారణమవుతున్న పారాక్వాట్ డైక్లోరైడ్ (గడ్డి మందు) పై తక్షణమే పూర్తి నిషేధం విధించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని లోక్‌సభలో డిమాండ్ చేశారు. శుక్రవారం పార్లమెంట్ జీరో అవర్‌లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎంపీ ఆందోళన వ్యక్తం చేశారు. పారాక్వాట్ డైక్లోరైడ్ (గడ్డి మందు) వినియోగం వల్ల నేల, నీరు, ఇసుక తీవ్రంగా కాలుష్యం అవుతున్నాయని, దీని ప్రభావం వ్యవసాయ వ్యవస్థలపై తీవ్రమవుతోందని వరంగల్ ఎంపీ స్పష్టం చేశారు. ఇది కేవలం పర్యావరణానికే కాకుండా ప్రజల ఆరోగ్యానికి కూడా ప్రాణాంతక ముప్పుగా మారిందని హెచ్చరించారు. అత్యంత ఆందోళనకర విషయం ఏమిటంటే, ఈ రసాయనం గ్రామీణ ప్రాంతాల్లో ఆత్మహత్యలకు "మరణాయుధం"గా మారిందని ఎంపీ పేర్కొన్నారు. పారాక్వాట్ సేవించిన సందర్భాల్లో దాదాపు 100 శాతం మరణాలు సంభవిస్తున్నాయని, దీనికి ఇప్పటివరకు సమర్థవంతమైన యాంటిడోట్ లేకపోవడం పరిస్థితిని మరింత విషమం చేస్తోందని అన్నారు.తెలంగాణలోని



వరంగల్ సహా పలు జిల్లాల్లో ఇది ఆత్మహత్యలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రమాదకర సాధనంగా మారిందని ఎంపీ కావ్య ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు, పర్యావరణం, సామాన్య ప్రజల ప్రాణాలను కాపాడేందుకు పారాక్వాట్ డైక్లోరైడ్ తయారీ, విక్రయం, వినియోగంపై సంపూర్ణ నిషేధం విధించాలని ఎంపీ కేంద్రాన్ని కోరారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (IMA) తెలంగాణ సహా పలువురు వైద్య నిపుణులు, ప్రజాప్రతినిధులు కూడా ఇదే అంశంపై ఇప్పటికే హెచ్చరికలు జారీ చేస్తూ నిషేధం కోసం ఒత్తిడి తెస్తున్నారని ఎంపీ గుర్తుచేశారు. ప్రమాదకర రసాయనాలకు బదులుగా సురక్షిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడంతో పాటు అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ కడియం కావ్య కోరారు.





## ఖమ్మం బస్తర్ కారిడార్‌ను నాలుగు లేన్లుగా విస్తరించండి: కేంద్ర మంత్రికి ఎంపీ వద్దిరాజు విజ్ఞప్తి

తెలంగాణ, మధ్య భారతానికి వ్యూహాత్మక జీవనాధారమైన ఖమ్మం బస్తర్ కారిడార్‌ను వెంటనే నాలుగు లేన్లుగా విస్తరించాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. తూర్పు తెలంగాణ, దాన్ని ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో అనుసంధానం, భద్రత, ఆర్థికాభివృద్ధిపై ప్రత్యక్షంగా ప్రభావం చూపే కీలకమైన మౌలిక సదుపాయాల లోపంపై దృష్టి సారించాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాజ్యసభలో శుక్రవారం ఆయన జీరో అవర్ లో మాట్లాడారు.

**కేంద్ర బిందువుగా కొత్తగూడెం..**

హై స్పీడ్ కారిడార్ల ద్వారా హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు ఉన్న రహదారి మార్గంలో గణనీయమైన అభివృద్ధి కనిపిస్తున్నదన్నారు. ఖమ్మం వెలుపల కొత్తగూడెం భద్రాచలం ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతాల అనుసంధానం నిర్లక్ష్యానికి గురైందన్నారు. వ్యూహాత్మకంగా ఇది అత్యంత కీలకమైన ఒక జీవనాడి అని, దీన్ని ఒడిశా వైపు కూడా అనుసంధానం చేయొచ్చని రవిచంద్ర సూచించారు. ఈ కారిడార్ కేవలం ఒక రహదారి మాత్రమే కాదని, ఇది తెలంగాణ ఛత్తీస్‌గఢ్‌ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను అనుసంధానించే వ్యూహాత్మకమైనదని చెప్పారు. ఈ నెట్‌వర్క్‌కు కొత్తగూడెం కేంద్ర బిందువుగా ఉంటుందన్నారు.

**ఇంధన వెన్నెముకగా..**

సింగరేణి బొగ్గు క్షేత్రాలు, థర్మల్ విద్యుత్ ప్లాంట్లు, ప్రధాన పరిశ్రమలకు నిలయమైన కొత్తగూడెం పాల్వంచలు తెలంగాణ పారిశ్రామిక, ఇంధన వెన్నెముకగా ఉన్నాయని చెప్పారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్నా ఖమ్మం దాటిన తర్వాత ఈ ప్రాంతంలో రహదారి మౌలిక సదుపాయాలు సరిగా లేవన్నారు. ఈ ప్రాంతం గుండా వెళ్లే వాహనాలు తరుచూ ట్రాఫిక్ రద్దీలో చిక్కుకోవాల్సి వస్తున్నదని వివరించారు. ఖమ్మంకొత్తగూడెంభద్రాచలంబస్తర్ కారిడార్ ను వెంటనే నాలుగు లేన్ల రహదారిగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**రవాణా సులభతరం..**

ఈ నాలుగు లేన్ల కారిడార్ కొత్తగూడెంను త్రిరాష్ట్ర లాజిస్టిక్స్ కేంద్రంగా రూపుదాల్చి రాష్ట్రాల మధ్య బొగ్గు, ఖనిజాలు, అటవీ ఉత్పత్తులు, పారిశ్రామిక వస్తువుల నిరాటంక రవాణాను సులభతరం చేస్తుందని వద్దిరాజు వివరించారు. ఈ రహదారి గిరిజన, వెనుకబడిన ప్రాంతాల గుండా వెళ్తుందని, ఈ అనుసంధానాన్ని బలోపేతం చేస్తే ఈ వర్గాలను ఆర్థిక వ్యవస్థలో ఏకీకృతం చేయొచ్చన్నారు. విద్య, ఆరోగ్య సంరక్షణ, మార్కెట్లను మరింత మెరుగుపరుస్తుందని చెప్పారు. బస్తర్, సుక్మా వైపు విస్తరించి ఉన్న ప్రాంతాలతో సహా ఇది నక్సల్ ప్రభావిత ప్రాంతమని, మౌలిక సదుపాయాలు కేవలం అభివృద్ధి మాత్రమే కాదని, అవి భద్రతా దళాలకు, పరిపాలనకు, స్థిరత్వానికి వ్యూహాత్మక అవసరమని పేర్కొన్నారు.

## ఏప్రిల్ 25న రాజకీయ పార్టీని ప్రకటిస్తా: కవిత

వచ్చేనెల 25న రాజకీయ పార్టీ ని ప్రకటిస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. ఉదయం 10 గంటలకు మంచి ముహూర్తం ఉందన్నారు. శ్రీరామనవమి రోజున ఈ ప్రకటన చేయడం సంతోషంగా ఉందన్నారు. మేడ్చల్ లోని అద్వయ కన్వేషన్ లో నిర్వహించే పార్టీ ఆవిర్భావ సభకు యువత, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ మేరకు నిజామాబాద్‌లో శుక్రవారం మీడియాతో కవిత మాట్లాడారు. రాష్ట్ర రాజకీయాలను మార్చే సత్తా యువత చేతుల్లోనే ఉందన్నారు. ఇన్నాళ్ల తెలంగాణలో ప్రభుత్వాలు యువతకు ఉద్యోగాలు కల్పించలేదని విమర్శించారు. తాము పెట్టబోయే పార్టీ యువత కోసం ఏం చేయబోతుందో పార్టీ ప్రకటన రోజునే వెల్లడిస్తామన్నారు. యువతకు, మహిళలకు తమ పార్టీలో అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. పురుషులు నడిపిన పార్టీలను చూశామని ఇక ఇప్పుడు మహిళలు



రాజకీయాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. ఇంటికొచ్చే లోన్ల కోసం, పంటకొచ్చే బోనస్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి పోవాలన్నారు. ఇలా ఇంకెన్నో సమస్యలను పరిష్కరించుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. మహిళల్లో మార్పు తీసుకురావడానికి ఒక ఆడబిడ్డగా ముందుకొస్తున్నానని.. తనకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి పల్లె నుంచి మహిళలు, యువత, కార్యకర్తలు దండులా కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 25న ఉదయం 8 గంటల లోపే వేదిక ప్రాంగణంలోకి చేరుకోవాలని కవిత కోరారు.

## ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి : మంత్రి పొన్నం

సీతారాముల ఆశీస్సులతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు పడాలి, పంటలు పండాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. శ్రీరామ నవమి సందర్భంగా వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న శివార్చన స్టేజీ వద్ద సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమర్పించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కల్యాణానికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించామని తెలిపారు. సీతారాముల ఆశీస్సులతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలన్నారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. వేములవాడలో శ్రీ సీతారాముల కల్యాణం



నిర్వహించడం సంప్రదాయంగా వస్తుందని వివరించారు. కల్యాణానికి 50వేల భక్తులు వస్తారనే అంచనా మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. పందిళ్లు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయించామని పేర్కొన్నారు. నూతన వేదిక వద్ద శివ, సీతారాముల కల్యాణం వేడుకలు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు అవుతున్నాయని వివరించారు. సీతారాముల ఆశీస్సులు రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.

## తెలంగాణలో 'క్యాన్సర్' ప్రమాద ఘంటికలు..! 'నోటి క్యాన్సర్' బాధితులే అధికం..!!

తెలంగాణలో క్యాన్సర్ ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ఏడాదికి ఏడాది క్యాన్సర్ కేసులు పెరిగిపోతూనే ఉన్నాయి. ప్రథమ దశలో క్యాన్సర్‌ను గుర్తించకపోవడంతో.. మరణాల సంఖ్య కూడా అధికమవుతుంది. మొత్తంగా క్యాన్సర్ కేసులను గుర్తించడంలో తెలంగాణ నిశ్శబ్ద సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. ఈ పరిస్థితికి కారణం.. స్క్రీనింగ్ రేటు అత్యంత తక్కువగా ఉండటమే అని నివేదికలు చెబుతున్నాయి. చివరి దశలో క్యాన్సర్ బయటపడడంతో.. అప్పటికే అది ముదిరి ప్రాణాలను బలి తీసుకుంటుంది. నిమ్స్‌లోని ఐసీఎంఆర్ నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ ఇన్ఫర్మేటిక్స్ అండ్ రీసెర్చ్ తెలంగాణ క్యాన్సర్ బర్డెన్ ప్రొఫైల్ 2026 నివేదికను శుక్రవారం విడుదల చేసింది. ఈ నివేదికలో ఆందోళనకరమైన విషయాలు వెల్లడి అయ్యాయి. 30 నుంచి 49 ఏండ్ల వయసు గల వ్యక్తుల్లో స్క్రీనింగ్ కొరవడిందని నివేదికలో పేర్కొన్నారు. చాలా మంది ముందుస్తుగా స్క్రీనింగ్ చేయించుకోకపోవడం వల్లే క్యాన్సర్ శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించి.. ముదిరిన తర్వాత బయటపడుతుంది. దీంతో చికిత్స కష్టంగా మారడంతో పాటు ఖరీదైనదిగా కూడా మారుతోంది. అటు చికిత్స చేయించుకోలేక, ఇటు ఖర్చు భరించలేక.. చివరకు ప్రాణాలను కోల్పోతున్నారు.

**రొమ్ము క్యాన్సర్ అత్యంత సాధారణం**

పురుషులలో అత్యంత సాధారణమైన క్యాన్సర్ నోటి క్యాన్సర్. ఈ క్యాన్సర్‌ను గుర్తించేందుకు ఉద్దేశించిన పరీక్షను కేవలం 2.6 శాతం మంది పురుషులు మాత్రమే చేయించుకున్నారు.



మహిళల విషయానికి వస్తే రొమ్ము క్యాన్సర్ అత్యంత సాధారణంగా మారిపోయింది. 0.3 శాతం మంది మహిళలు మాత్రమే క్లినికల్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్ చేయించుకున్నారు. మహిళల్లో రెండో అత్యంత సాధారణ క్యాన్సర్ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్.. దీన్ని కేవలం 3.3 శాతం మంది మహిళలు మాత్రమే ఇప్పటి వరకు స్క్రీనింగ్ చేయించుకున్నారు.

**క్యాన్సర్‌కు అతిపెద్ద కారకం పొగాకు**

55 శాతం మంది పురుషుల్లో, 62 శాతం మంది మహిళల్లో స్టేజ్ 4లోనే క్యాన్సర్ నిర్ధారణ అవుతుంది. అయితే అప్పటికే క్యాన్సర్ కారకాలు ఇతర అవయవాలకు వ్యాపించి.. వ్యాధి మరింత ముదురుతుంది. దీంతో ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుంది. తెలంగాణలో క్యాన్సర్‌కు అతిపెద్ద కారకం పొగాకు అని తేలింది. పొగాకు వినియోగం వల్లే పురుషుల్లో 58.8 శాతం మంది, మహిళల్లో 29.7 శాతం మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు. 2026 నాటికి పురుషుల్లో 21,252 కొత్త కేసులు నమోదు కాగా, మహిళల్లో 25,510 కొత్త కేసులు నమోదు అయ్యాయి. ఈ ఒక్క ఏడాదిలోనే చిన్నారులు, కౌమారదశలో ఉన్నవారిలో 1,199 కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతాయని నివేదిక అంచనా వేస్తోంది. ఈ నివేదిక విడుదల సందర్భంగా నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నాగరి బీరప్ప మాట్లాడారు. క్యాన్సర్‌పై ముందుగానే ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. మొదటి దశలోనే క్యాన్సర్‌ను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణలో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయన్న దానికి ఈ నివేదికనే నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ సదాశివుడు గుండేటి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలతో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులను చేయించుకోవాలని సూచించారు.

# కుప్పకూలిన సూచీలు...

## భారీ నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు




**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిశాయి. రెండు రోజుల వరుస లాభాలకు బ్రేక్ వేస్తూ సూచీలు కుప్పకూలాయి. మధ్యప్రాచ్యంలో నెలకొన్న అనిశ్చితి ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య జరుగుతున్న చర్చలపై నెలకొన్న ఉత్కంఠతో పెట్టుబడిదారులు అమ్మకాలకు మొగ్గుచూపారు. ఫలితంగా, సెన్సెక్స్ 1,690.25 పాయింట్లు నష్టపోయి 73,583.22 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 486.85 పాయింట్లు క్షీణించి 22,819.60 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 షేర్లలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అత్యధికంగా 4.55 శాతం నష్టపోయింది. బజాజ్ ఫైనాన్స్, ఇండిగో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు కూడా భారీగా పతనమయ్యాయి. అయితే, టీసీఎస్, భారతీ ఎయిర్‌టెల్, పవర్ గ్రిడ్ షేర్లు మాత్రం లాభాల్లో ముగియడం గమనార్హం. రంగాల వారీగా చూస్తే, ఐటీ మినహా అన్ని సూచీలు నష్టాల్లోనే ముగిశాయి. పీఎస్‌యూ బ్యాంకులు, రియాల్టీ, ఆటో షేర్లలో అమ్మకాల ఒత్తిడి ఎక్కువగా కనిపించింది. బ్రాడర్ మార్కెట్లలోనూ ఇదే ట్రెండ్ కొనసాగింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 2.24 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1.88 శాతం మేర నష్టపోయాయి. ప్రస్తుత మార్కెట్ అనిశ్చితి దృష్ట్యా, సూచీలు పెరిగినప్పుడు అమ్మకాలు జరపడమే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. నిఫ్టీ 23,500 స్థాయికి చేరినప్పుడు అమ్మకాల ఒత్తిడి ఎదురుకావచ్చని, ఒకవేళ 22,800 స్థాయిని కోల్పోతే మార్కెట్ మరింత బలహీనపడే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# ఆ తగ్గింపు కంపెనీలకే...

## వినియోగదారులకు కాదు

### చమురు ధరలపై స్పష్టత ఇచ్చిన కేంద్రం



**న్యూఢిల్లీ:** వాహనదారులకు పెట్రోల్, డీజిల్ ధరల విషయంలో ఎలాంటి ఊరట లభించలేదు. పెట్రోల్, డీజిల్‌పై లీటర్‌కు రూ.10 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని తగ్గిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. అయితే, ఈ తగ్గింపు ప్రయోజనం వినియోగదారులకు చేరదని, రిటైల్ ధరలు యథాతథంగా కొనసాగుతాయని స్పష్టం చేసింది. ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు ఎదుర్కొంటున్న భారీ నష్టాలను భర్తీ చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పెట్రోలియం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుత అంతర్జాతీయ ధరల ప్రకారం, ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం వంటి సంస్థలు లీటర్ పెట్రోల్‌పై సుమారు రూ. 26, లీటర్ డీజిల్‌పై రూ. 81.90 చొప్పున నష్టపోతున్నాయి. ఈ కంపెనీలు రోజుకు మొత్తంగా రూ. 2,400 కోట్ల నష్టాన్ని భరిస్తున్నాయని మంత్రిత్వ శాఖ వివరించింది. తాజాగా తగ్గించిన రూ.10 ఎక్సైజ్ సుంకం ఈ నష్టాల్లో కొంత భాగాన్ని భర్తీ చేస్తుందని, దీనివల్ల సరఫరాకు అంతరాయం కలగకుండా చూసుకోవచ్చని పేర్కొంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా గత నెల రోజుల్లోనే అంతర్జాతీయంగా ముడి చమురు ధర బ్యారెల్‌కు 70 డాలర్ల నుంచి 122 డాలర్లకు (దాదాపు 75 శాతం పెరుగుదల) పెరిగిందని ప్రభుత్వం తెలిపింది. ప్రపంచంలోని అనేక దేశాల్లో ఇంధన ధరలు 20 శాతం నుంచి 50 శాతం వరకు పెరిగినా, భారత్‌లో మాత్రం ధరలను స్థిరంగా ఉంచామని పేర్కొంది. సామాన్య పౌరులను కాపాడేందుకే ప్రధాని మోదీ ప్రభుత్వ ఆదాయాన్ని వదులుకుని ఈ నిర్ణయం తీసుకున్నారని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి అన్నారు. ఇదే సమయంలో, డీజిల్ ఎగుమతులపై ప్రభుత్వం కొత్తగా సుంకాన్ని విధించింది. అంతర్జాతీయంగా ధరలు పెరిగిన నేపథ్యంలో, ఎగుమతులను నిరుత్సాహపరిచి, దేశీయ అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. ప్రపంచ ఇంధన పరిస్థితిని నిశితంగా గమనిస్తూ, వినియోగదారులకు సరఫరా, ధరల స్థిరత్వాన్ని కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని కేంద్రం హామీ ఇచ్చింది.

# వాణిజ్య సిలిండర్లపై కేంద్రం కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ:** వాణిజ్య, పారిశ్రామిక ఎల్పీజీ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇరాన్ యుద్ధం కారణంగా ఏర్పడిన గ్యాస్ కొరత నేపథ్యంలో కమర్షియల్ సిలిండర్ల కేటాయింపు కోటాను 50 శాతం నుంచి 70 శాతానికి పెంచుతూ శుక్రవారం కీలక నిర్ణయం తీసుకుంది. దిగుమతులకు అంతరాయం ఏర్పడటంతో పరిశ్రమలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

ఈ పెంపులో భాగంగా ఉక్కు, ఆటోమొబైల్, టెక్స్‌టైల్, రసాయనాలు, ప్లాస్టిక్స్ వంటి కార్మిక ఆధారిత రంగాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఇతర పరిశ్రమలకు కూడా ఈ రంగాలు మద్దతుగా నిలుస్తున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం ఉన్న 50 శాతం కేటాయింపులకు అదనంగా మరో 20 శాతం సరఫరా చేయనున్నట్లు ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

అయితే, ఈ అదనపు 20 శాతం కోటా పొందాలంటే వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులు తప్పనిసరిగా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల వద్ద నమోదు చేసుకోవడంతో పాటు తమ నగరాల్లోని సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థల వద్ద పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) కోసం దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేసింది. ప్రత్యేక ఉష్ణప్రయోజనాల కోసం ఎల్పీజీని వాడే పరిశ్రమలకు ఈ నిబంధన నుంచి మినహాయింపు ఉంటుందని కూడా ఉత్తర్వుల్లో వివరించారు. సిలిండర్ల పంపిణీ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా యంత్రాంగాలు చూసుకుంటాయని తెలిపింది. ఇదిలా ఉంటే... హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే మరిన్ని భారతీయ ఎల్పీజీ నౌకలకు అనుమతి ఇచ్చేందుకు ఇరాన్ సానుకూలంగా స్పందించింది. ఈ విషయమై భారత అధికారులు జరిపిన చర్చలు ఫలించడంతో త్వరలో గ్యాస్ సరఫరా సంక్షోభం తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు.

# ముంబై ఇండియన్స్‌పై రోహిత్ శర్మ హ్యాట్రిక్..



**ముంబై:** ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో విజయవంతమైన సారథుల్లో ఒకడైన రోహిత్ శర్మ అలవోకగా సిక్సర్లు కొడుతాడని తెలుసు. బౌలర్లను వణికిస్తూ తనమార్క్ పుల్‌షాట్లతో అలరించే హిట్‌మ్యాన్‌కు ఐపీఎల్‌లో అరుదైన రికార్డుంది. బ్యాటుతో విధ్వంసం సృష్టించే రోహిత్.. బంతితోనూ రాణించి హ్యాట్రిక్ తీశాడు. అది కూడా ముంబై ఇండియన్స్‌పైన. ఐపీఎల్ చరిత్రలో అమిత్ మిశ్రా మూడు సార్లు ఈ ఫీట్‌తో రికార్డు నెలకొల్పాడు.

ఐపీఎల్ కొత్త సీజన్ వస్తుందంటే చాలు రికార్డుల గురించిన చర్చ జరుగుతుంది. అత్యధిక పరుగులు, ఎక్కువ వికెట్లు.. రికార్డు బ్రేకర్స్ ఎవరు? వంటివి ఓసారి గుర్తు చేసుకుంటారంతా. హ్యాట్రిక్ తీసిన బౌలర్ల పేర్లు కూడా తెరమీదకు వస్తుంటాయి. వీరిలో అమిత్ మిశ్రా రికార్డు స్థాయిలో మూడుసార్లు హ్యాట్రిక్ తీశాడు. ఆరంభ సీజన్‌లోనే దక్కన్ చార్జర్స్‌పై వరుసగా మూడు వికెట్లు తీసిన ఈ లెగ్ స్పిన్నర్..

2011లో కింగ్స్ లెవన్ పంజాబ్‌పై, 2013లో పుణే వారియర్స్‌పై హ్యాట్రిక్ నమోదు చేశాడు. భారత మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ రెండుసార్లు హ్యాట్రిక్‌తో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. రోహిత్ శర్మ 2009లో ముంబై ఇండియన్స్‌పై హ్యాట్రిక్ తీశాడు.

వరుస బంతుల్లో అభిషేక్ నాయర్, హర్భజన్ సింగ్‌లను బౌల్డ్ చేసి.. జేపీ డుమినీని క్యాచ్ ఔట్ ద్వార వెనక్కి పంపి మూడో వికెట్ సాధించాడు.

### ఐపీఎల్ హ్యాట్రిక్ వీరుల జాబితా

అమిత్ మిశ్రా -- 2008(జం దక్కన్ ఛార్జర్స్), 2011(జం పంజాబ్ కింగ్స్), 2013 (జం పుణే వారియర్స్)

యువరాజ్ సింగ్ -- 2009(జం ఆర్సీబీ), 2009(జం దక్కన్ ఛార్జర్స్)

లక్ష్మీపతి బాలాజీ -- 2008 (జం పంజాబ్ కింగ్స్)

ముఖాయ ఎన్తిని -- 2008 (జం కోల్‌కతా నైట్ రైడర్స్)

రోహిత్ శర్మ -- 2009 (జం ముంబై ఇండియన్స్)

హర్భజన్ సింగ్ -- 2009 (జం దక్కన్ ఛార్జర్స్)

# ఆర్సీబీకి మరో స్ట్రోక్..

## ఫిట్‌నెస్ టెస్టులో విఫలమైన స్టార్ పేసర్..!




**న్యూఢిల్లీ:** ఐపీఎల్ ఆరంభానికి ముందే పలు ఫ్రాంచైజీలకు వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. పలు జట్లకు చెందిన కీలక ఆటగాళ్లు గాయాలతో టోర్నీ నుంచి వైదొలిగారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు సైతం అదే పరిస్థితి ఎదుర్కొంటోంది. ప్రధాన పేసర్ జోష్ హేజిల్‌వుడ్ కొన్ని మ్యాచ్‌లకు దూరం కానుండగా.. మరో విదేశీ పేసర్ సైతం ఐపీఎల్ ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. శ్రీలంక ఆటగాడు నువాన్ తుషారకు ఆ దేశ బోర్డు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడమే అందుకు కారణం.

పంతొమ్మిదో సీజన్‌లో ఆర్సీబీని పేసర్ల కొరత వెంటాడుతోంది. గాయం నుంచి కోలుకుంటున్న ప్రధాన పేసర్ జోష్ హేజిల్‌వుడ్ కొన్ని మ్యాచ్‌లకు దూరం కానుండగా.. కేసులో ఇరుక్కున్న యశ్ దయాల్‌పై ఫ్రాంచైజీ వేటు వేసింది. ఈ పరిస్థితుల్లో మరో పేసర్ నువాన్ తుషార మెగా టోర్నీలో ఆడడంపై ఇంకా స్పష్టత రాలేదు. శ్రీలంక బోర్డు అతడికి ఇంకా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వలేదు. దాంతో, తుషార ఈ సీజన్‌కు అందుబాటులో ఉండడంపై సందేహాలు నెలకొన్నాయి.

ఫిట్‌నెస్ నిరూపించుకున్నాకే

శ్రీలంక క్రికెట్ బోర్డు ఇటీవల ఫిట్‌నెస్ ప్రమాణాల విషయంలో కొత్త నిబంధనలు ప్రవేశపెట్టింది. ఎవరైనా సరే ఫిట్‌నెస్ నిరూపించుకున్నాకే విదేశీ లీగ్స్, ద్వైపాక్షిక సిరీస్‌లో ఆడేందుకు అనుమతి లభిస్తుంది. తుషార విషయానికొస్తే ఈమధ్య గాయపడలేదు. బౌలింగ్ చేసేందుకు అతడు సిద్ధంగా ఉన్నాడు. కానీ, లంక బోర్డు నిర్దేశించిన ఫిట్‌నెస్ ప్రమాణాలను అందుకోవడంలో మనోడు విఫలమయ్యాడు. దాంతో, అతడికి ఐపీఎల్‌లో ఆడేందుకు అవసరమైన ఎన్ఓసీ రాలేదు. అయితే.. శ్రీలంక ఆటగాళ్లు దుష్మంత్ చమీర, దసున్ శనక, పథుమ్ నిశాంక, కమిందు మెండిస్‌లకు ఎన్ఓసీ లభించింది. బోర్డు నుంచి అనుమతి రావడంతో వీరు ఐపీఎల్ ఆడేందుకు సిద్ధమవుతున్నారు. మార్చి 28న చిన్నస్వామి స్టేడియంలో ఆరంభ మ్యాచ్‌తో వేసవి క్రీడా వినోదం మొదలవ్వనుంది. తొలి పోరులో ఆర్సీబీ, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఢీ కొట్టనున్నాయి.

# భారత ఫుట్‌బాల్ జట్టుకు అవమానం..



## స్టేడియంలోకి అనుమతించని సిబ్బంది..!


**న్యూఢిల్లీ:** ఆసియా కప్ క్వాలిఫయర్‌పై గురి పెట్టిన భారత పురుషుల ఫుట్‌బాల్ జట్టుకు ఘోర అవమానం జరిగింది. ప్రాక్టీస్ మ్యాచ్ ఆడేందుకు వెళ్లిన హెడ్‌కోచ్ ఖలీద్ జమిల్, ఆటగాళ్లను స్టేడియం లోపలికి అనుమతించలేదు. ఫలితంగా మ్యాచ్‌కు ముందు జరగాల్సిన మీడియా సమావేశం జరుగలేదు. ఫుట్‌బాల్ టీమ్‌ను స్టేడియంలోకి అనుమతించక పోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఈమధ్య కాలంలో పేలవమైన ఆటతో నిరాశపరుస్తున్న భారత ఫుట్‌బాల్ జట్టుకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఏఎఫ్‌సీ ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో హాంకాంగ్‌తో మ్యాచ్‌కు సిద్ధమవ్వాలనుకున్న బ్లూ టైగర్స్‌కు కొచ్చిలోని స్టేడియం లోపలికి అనుమతి లభించలేదు. గురువారం కోచ్ ఖలీద్ జమిల్, ముగ్గురు ఆటగాళ్లు జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రాక్టీస్ చేసేందుకు వెళ్లారు. కానీ, ఆలిండియా ఫుట్‌బాల్ సంఘం బాకీ డబ్బులు చెల్లించని కారణంగా వారిని సిబ్బంది లోపలికి అనుమతించలేదు.

ఈ ఘటనపై కొచ్చి ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడు నవాస్ మీరన్ మాట్లాడుతూ.. అలా ఏం జరగలేదని మొదట బుకాయించాడు. చిన్న సాంకేతిక సమస్య ఏర్పడిందని.. అందుకే కోచ్, ఆటగాళ్లను అనుమతించలేదని అతడు చెప్పాడు. అయితే.. షెడ్యూల్ ప్రకారం భారత ఆటగాళ్లు ప్రాక్టీస్ చేసుకోవచ్చని మీరన్ వెల్లడించాడు. 'ఆసియా కప్ క్వాలిఫయర్ షెడ్యూల్ ప్రకారం జరుగుతుంది. గురువారం జరిగిన సంఘటనకు చిన్నపాటి సాంకేతిక సమస్యే కారణం. ఈ సమస్య త్వరగా పరిష్కారం కానుంది' అని మీరన్ పేర్కొన్నాడు. ఆసియా క్వాలిఫయర్స్‌లో భాగంగా మార్చి 31వ తేదీన హాంకాంగ్‌తో భారత జట్టు తలపడనుంది.

# ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలకు ఉచితంగా ఐపీఎల్ టికెట్లు..






**న్యూఢిల్లీ:** ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌కు రేపటితో తెరలేవనుంది. చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ, సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌తో మెగా టోర్నీ మొదలవ్వనుంది. ఈ మ్యాచ్ టికెట్లు ఇప్పటికే అమ్ముడవ్వగా.. ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేల కోసం కర్నాటక క్రికెట్ సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. మేము వీఐపీలం, ఐపీఎల్ టికెట్లు మాకు ఇవ్వరా? అని బెదిరించినందున సమస్యను పెద్దది చేయడం ఇష్టంలేక ఉచితంగా టికెట్లు ఇవ్వాలని తీర్మానించింది. శుక్రవారం ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిసిన కేఎస్‌సీఏ అధ్యక్షుడు వెంకటేశ్ ప్రసాద్ వివాదానికి తెరదించాడు.

'మేము వీఐపీలం. ఐపీఎల్ టికెట్ల కోసం క్యూలో నిల్చోవాలా?' అని ప్రశ్నించిన కర్నాటక ఎమ్మెల్యేలు తమ పంతం నెగ్గించుకున్నారు. తమకు ఉచితంగా ఐపీఎల్ టికెట్లు ఇవ్వాలని, మైదానంలో ప్రత్యేక సీట్లు కేటాయించాలని వీరు చేసిన డిమాండ్లకు కర్నాటక రాష్ట్ర క్రికెట్ సంఘం అంగీకరించింది. ఎమ్మెల్యేల బెదిరింపుల నేపథ్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిశాడు కేఎస్‌సీఏ అధ్యక్షుడు వెంకటేశ్ ప్రసాద్. ఐపీఎల్ ఆరంభ వేడుకకు రావాల్సిందిగా సీఎంకు ఆహ్వాన పత్రిక అందించారు. అంతేకాదు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఉచితంగా ఐపీఎల్ టికెట్లు ఇస్తామని ముఖ్యమంత్రికి వెంకటేశ్ ప్రసాద్ తెలిపారు.

ఈ వ్యవహారంపై ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందిస్తూ.. 'ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నాలుగు టికెట్లు ఇవ్వాలని స్పీకర్ కోరారు. కానీ, ఇప్పటికే మ్యాచ్ టికెట్లు అమ్ముడయ్యాయి. రేపే మ్యాచ్ జరుగనున్నందున టికెట్ల సర్దుబాటుకు సమయం కూడా లేదు. టికెట్లు ఆశిస్తున్న ప్రజాప్రతినిధులు చాలామంది ఉన్నారు. వీరికి ఒకటే టికెట్ దక్కనుంది. అయితే.. కుటుంబంతో సహా వెళ్లేందుకు వీలుగా ఒక్కొక్కరికి రెండేసీ ఇవ్వాలని కర్నాటక క్రికెట్ సంఘం, ఆర్సీబీ కొత్త యాజమాన్యాన్ని అభ్యర్థించాను' అని అన్నారు.

## ఎమ్మెల్యేలను గౌరవించడం లేదు

ఐపీఎల్ టికెట్ల కోసం కర్నాటకలో రగడ మొదలైంది. హుంగుండ్ శాసనసభ్యుడైన విజయానంద్ కషపనవర్ కర్నాటక క్రికెట్ సంఘానికి టికెట్ల గురించి కొన్ని ఆదేశాలిచ్చారు. మార్చి 28న ఐపీఎల్ మ్యాచ్ జరుగనుంది. ఎమ్మెల్యేలు, మంత్రులు, వారి కుటుంబ సభ్యులకు కర్నాటక క్రికెట సంఘం టికెట్లు ఇవ్వడం లేదు. కానీ, ప్రభుత్వం నుంచి కేఎస్‌సీఏ అన్నిరకాల ప్రయోజనాలు పొందుతోంది. అయినా కర్నాటక క్రికెట్ సంఘం ఎమ్మెల్యేలను మాత్రం గౌరవించడం లేదు. అందుకని మేము ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాం. ఐపీఎల్ టికెట్ల విషయాన్ని ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీలో లేవనెత్తారు. నేను వారి ప్రతిపాదనకు అంగీకరిస్తున్నా. ఎమ్మెల్యేలకు కనీసం ఐదు టికెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను కోరాను అని విజయానంద్ తెలిపారు. అంతేకాదు మైదానంలో తమకు ప్రత్యేక సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. మేము వీఐపీలం. అందరిలా మేము ఐపీఎల్ టికెట్ల కోసం క్యూలో నిల్చోలేం. మేము గత సీజన్‌లో ఐపీఎల్ మ్యాచ్ చూసేందుకు వెళ్లాం. చాలాసేపు క్యూలో నిల్చున్నాం. సాధారణ ప్రజల మాదిరిగానే మమ్మల్ని గ్యాలరీలోకి పంపించారు. ఈసారి అలా జరగదు అని ఆయన కర్నాటక క్రికెట్ సంఘం తీరుపై విమర్శలు గుప్పించారు.



# పెద్ది టీజర్ విడుదల చేసిన చిత్రబృందం

**టాకీస్:** రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'పెద్ది'. రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా గ్లింప్స్‌ను విడుదల చేశారు. 'పెద్ది అంటే బంతితో బ్యాటుకు ఎదురెళ్లే ఆట కాదురా.. ప్రాణంతో సావుకు ఎదురెళ్లే ఆట' అనే డైలాగు.. 'ఆటే నా పొగరు' అని హీరో చెప్పడం ఆకట్టుకుంటోంది . చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తోన్న ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు 'పెద్ది' టీమ్ స్పెషల్ ట్రీట్ అందించింది. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ భారీ రూరల్ స్పోర్ట్స్ డ్రామా నుంచి మార్చి 27న సరికొత్త టీజర్ విడుదలై సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇప్పటికే విడుదలైన మొదటి టీజర్‌లో చరణ్ క్రికెట్ ప్లేయర్‌గా కనిపించి ఆకట్టుకోగా, తాజా టీజర్‌లో మాత్రం పూర్తిగా భిన్నమైన మాస్ అవతార్‌లో దర్శనమిచ్చాడు. కుస్తీ పోటీలలో పాల్గొనే శక్తివంతమైన యోధుడిగా ఆయన కనిపించిన తీరు అభిమానులను ఉ ద్రూతలూగిస్తోంది. భారీ దేహదారుఢ్యం, కఠినమైన చూపులు, రఫ్ లుక్ అన్నీ చరణ్ పాత్రను మరింత పవర్‌ఫుల్‌గా చూపిస్తున్నాయి. ఈ టీజర్ ద్వారా సినిమా నేపథ్యం, కథా గురించి కొంత క్లారిటీ వచ్చింది. ఉత్తరాంధ్ర గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో స్థానిక క్రీడలు, ముఖ్యంగా కుస్తీ పోటీలు కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తోంది. చరణ్ ఫిజిక్, బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌లో ఆమె పాత్ర కూడా ఆసక్తికరంగా ఉ ండబోతుందని సమాచారం. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, 'పెద్ది' సినిమా భారీ స్థాయిలో రూపొందుతోంది. కథ, టేకింగ్, మ్యూజిక్, యాక్షన్ అన్ని విభాగాల్లో ఈ చిత్రం కొత్త ప్రమాణా లు సృష్టించే అవకాశముందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే టీజర్‌తోనే భారీ బజ్ క్రియేట్ చేసిన 'పెద్ది', విడుదల తర్వాత బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాల్సి ఉంది.



# ఇప్పట్లో పెళ్లి ఆలోచన లేదు


## నిర్మోహమాటంగా చెప్పిన సాయిపల్లవి

**టాకీస్:** దక్షిణాది సినీ పరిశ్రమలో సహజ నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న స్టార్ హీరోయిన్ సాయి పల్లవి మరోసారి వార్తల్లో నిలిచారు. డ్యాన్స్ షోల నుంచి సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టి, తన టాలెంట్‌తో టాప్ హీరోయిన్‌గా ఎదిగిన ఆమె ప్రయాణం నిజంగా స్ఫూర్తిదాయకం. చిన్నప్పటి నుంచే నాట్యం, నటనపై ఆసక్తి ఉన్నప్పటికీ చదువును ప్రాధాన్యంగా తీసుకుని మెడికల్ డిగ్రీ పూర్తి చేసిన సాయి పల్లవి, ప్రేమమ్ సినిమాలో 'మలర్ టీచర్' పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత ఫిదా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరై, తన సహజ నటన, తెలంగాణ యాసతో కుర్రకారును మెస్మరైజ్ చేసింది. దీంతో ఆమెకు 'లేడీ పవర్ స్టార్' అనే ట్యాగ్ కూడా వచ్చింది. ప్రస్తుతం ఆమె కెరీర్ పీక్‌లో ఉంది. బాలీవుడ్‌లో జునైద్ ఖాన్ తో కలిసి ఓ సినిమాతో ఎంట్రీ ఇస్తుండగా, ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ రామాయణం లో సీత పాత్ర పోషించడం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. అలాగే తమిళంలో ధనుష్ సరసన కూడా ఓ భారీ చిత్రంలో నటిస్తూ బిజీగా ఉంది. ఇదిలా ఉంటే, ఇటీవల ఆమె పెళ్లిపై వస్తున్న రూమర్లకు తానే స్వయంగా ఫుల్‌స్టాప్ పెట్టింది. ఒక కార్యక్రమంలో మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ సాయి పల్లవి స్పష్టంగా తన అభిప్రాయం వెల్లడించింది. 'ప్రస్తుతం నా పూర్తి దృష్టి కెరీర్‌పైనే ఉంది. పెళ్లి గురించి ఇప్పట్లో ఎలాంటి ఆలోచన లేదు. నేను ప్రస్తుతం సింగిల్‌గానే ఉన్నాను అని చెప్పి అందరికీ క్లారిటీ ఇచ్చింది. ఆమె పెళ్లి విషయంపై సోషల్ మీడియాలో విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఫ్యాన్స్ ఆమె నిర్ణయాన్ని సమర్థిస్తుంటే, మరికొందరు మాత్రం ఆమె పెళ్లి వార్త కోసం ఎదురుచూస్తున్నారు.

# శబ్దాల వెనుక దాగి ఉన్న రహస్యం..

**టాకీస్:** టాలీవుడ్‌లో వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న నటుడు ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'సుయోధన'. ప్రజ్వలా లైన్ క్రియేషన్స్ బ్యానర్‌పై వైఎస్ మాధవ్ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్, శ్రీరామ నవమి కానుకగా మార్చి 27న ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

వరుణ్ (ప్రియదర్శి) సినిమాలకు శబ్దాలను సృష్టించే 'ఫోలే' ఆర్టిస్ట్. అయితే, చిన్నప్పటి నుంచి అతనికి 'సుయోధన' అనే ఒక వింత శబ్దం వినిపిస్తూ, కళ్లముందు దుర్యోధనుడి ఆకారం కనిపిస్తూ భయపెడుతుంటుంది. వరుణ్ తండ్రి మద్దులూరి ప్రకాష్ (సాయి కుమార్) గొప్ప నాటక కళాకారుడు. కొడుకు భయం పోగొట్టడం కోసం తనకిష్టమైన దుర్యోధన పాత్రలు వేయడం కూడా ఆపేసి రాజకీయాల్లోకి ప్రవేశిస్తారు. వరుణ్ జీవితంలోకి



హీరోయిన్ సమిత (ద్రిషిక చందర్) ప్రవేశించిన తర్వాత కథ మలుపు తిరుగుతుంది. తనకు వినిపించే ఆ శబ్దానికి, కనిపించే ఆ రూపానికి తన ప్రాణహానితో సంబంధం ఉందని వరుణ్ గుర్తిస్తాడు. ఈ క్రమంలో తన తండ్రిపై జరిగిన దాడి, దాని వెనుక ఉన్న రాజకీయ కోణాలు, అసలు 'సుయోధన' అంటే ఎవరు అనే ఆసక్తికర అంశాలతో ఈ చిత్రం సాగుతుంది.




## భక్తి, భావోద్వేగాల

# మేళవింపుగా ఇరుముడి

టాకీస్: భక్తి, బంధాలు, భావోద్వేగాలతోపాటు... రవితేజ శైలి మాస్ అంశాల మేళవింపుతోనూ రూపొందుతున్న చిత్రమే 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రియ భవానీ శంకర్ కథానాయిక. బేబి నక్షత్ర, సాయికుమార్ ముఖ్య పాత్రల్ని పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే యాభై శాతం చిత్రీకరణని పూర్తి చేసుకుందీ చిత్రం. ప్రస్తుతం హైదరాబాద్‌లో యాక్షన్ సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. స్టంట్ కొరియోగ్రాఫర్లు అనల్ అరసు, రియల్ సతీశ్ నేతృత్వంలో విభిన్నమైన పోరాట ఘట్టాల్ని తెరకెక్కిస్తున్నారు. శ్రీరామనవమిని పురస్కరించుకుని చిత్రబృందం ఓ ప్రత్యేకమైన పోస్టర్‌ని విడుదల చేసింది. తండ్రీకూతుళ్లుగా నటిస్తున్న రవితేజ, బేబి నక్షత్ర ఆ పోస్టర్‌లో కనిపిస్తున్నారు. అద్భుతమైన కథ, కాన్సెప్ట్‌తో కూడిన చిత్రమిది. అయ్యప్ప మాల నేపథ్యం, అందమైన కుటుంబం, భావోద్వేగాలతోపాటు యాక్షన్ కూడా ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. తండ్రీ కూతుళ్ల బంధం ఈ సినిమాకి కీలకం. రవితేజ ఇప్పటివరకూ పోషించిన ప్రాతలతో పోలిస్తే ఇందులో మరింత ప్రత్యేకమైన పాత్రలో కనిపిస్తార'ని సినీ వర్గాలు చెప్పాయి. అజయ్ ఘోష్, రమేశ్ ఇందిర, శ్వాసిక, మీసాల లక్ష్మణ్, రాజ్‌కుమార్ సరిరెడ్డి, రమణ భార్గవ్, కిశోర్ కంచరపాలెం, కార్తీక్ అడుసుమిల్లి, మహేశ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్, ఛాయాగ్రహణం: విష్ణు శర్మ, ప్రొడక్షన్ డిజైన్: సాహి సురేశ్, కూర్పు: ప్రవీణ్ పూడి.

# రామ్‌చరణ్..నీ వ్యక్తిత్వమే శ్రీరామరక్ష

## తనయుడికి చిరంజీవి విషెష్

**టాకీస్:** రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో సందడి నెలకొంది. 'పెద్ది' గ్లింప్స్‌తో అభిమానుల్లో జోష్ పెంచారు. కుమారుడికి శుభాకాంక్షలు చెబుతూ చిరంజీవి అరుదైన ఫొటోలను పంచుకున్నారు. 'చరణ్ బాబు.. చిన్నప్పుడు నా వేలు పట్టుకొని నడిచిన స్థాయి నుంచి.. ఈరోజు ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచే స్థాయికి ఎదగడం చూస్తుంటే నాకు చాలా గర్వంగా ఉంది. సినిమా, వ్యక్తిగత జీవితాన్ని నువ్వు బ్యాలెన్స్ చేసే విధానం, కుటుంబంపై నీకున్న బాధ్యత, దేవుడిపై భక్తి, క్రమశిక్షణ, నీ విలువలు.. వీటిని చూసిన ప్రతిసారీ నీపై నా ప్రేమ, గౌరవం మరింత పెరుగుతూనే ఉ న్నాయి. ఆ దేవుడి ఆశీస్సులు, అభిమానుల ప్రేమాభిమానాలు నిన్ను ఉన్నత శిఖరాలకు నడిపించాలని కోరుకుంటున్నాను' అని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. 'పుట్టినరోజు శుభాకాంక్షలు మై స్వీటెస్ట్ కజిన్. ఈ ఇయర్ 'పెద్ది' మూవీ పెద్ద సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా అంటూ అల్లు అర్జున్ తెలిపారు.

'హ్యాపీ బర్త్‌డే అన్నయ్య! నువ్వు చిన్నప్పుడు ఎంత అల్లరి చేసేవాడివో నాకు ఇప్పటికీ



గుర్తుంది. కానీ ఇప్పుడు నిన్ను చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. ఇంతటి విజయాన్ని అందుకున్నా కూడా నువ్వు ఎంతో వినయంగా ఉంటావు. నీలో ఆ లక్షణం నాకు ఎంతో ఇష్టం. జీవితాన్ని నువ్వు డీల్ చేసే విధానం నన్ను ఎప్పుడూ ఆశ్చర్యపరుస్తుంది. అనవసరమైన హడావుడి, డ్రామాలు లేకుండా సైలెంట్‌గా ఉంటూనే నీలోని ప్రేమను, బలాన్ని చూపిస్తావు. నువ్వే నా ధైర్యం. ఐ లవ్ యూ అని వరుణ్ తేజ్ పోస్ట్ పెట్టాడు.

'హ్యాపీ బర్త్‌డే రామ్ చరణ్. పెద్ది గ్లింప్స్ అదిరిపోయింది. ఈ సినిమాతో నువ్వు మరో బ్లాక్‌బస్టర్ అందుకోవాలని కోరుకుంటున్నా అని నారా రోహిత్ విషెష్ చెప్పాడు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.